

నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
23 డిసెంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల






అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చండి

జగన్ నిజస్వరూపం తెలుసుకుంటున్న ప్రజలు

ఇచ్చిన హామీలను మరిచిన జగన్‌రెడ్డికి గుణపాఠం ఖాయం

11వ రోజు అంగన్‌వాడీల సమ్మెకు ఎమ్మెల్యే గొట్టిపాటి సంఘీభావం

## జగన్‌రెడ్డి అంగన్‌వాడీ

# సమస్యలపై కళ్లు తెరవండి

బల్లికురవ, మేజర్‌న్యూస్: 11వ రోజుల నుంచి సమ్మెబాట పట్టి రోడ్డుపై ఆందోళనలు చేస్తున్నా, అంగన్‌వాడీల సమస్యలను జగన్‌రెడ్డి పట్టించుకోవడం దుర్మార్గమైన చర్య అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల ఆందోళన కొనసాగుతోందని, జగన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గత 11 రోజులుగా అంగన్వాడీలు వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారన్నారు. శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బల్లికురవ మండలం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీల నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీ కార్మికులపై అపారమైన ప్రేమ వలకబోసి, అధికారంలోకి వచ్చిన తరువాత వారిని జగన్ రెడ్డి అణచి వేస్తున్నాడని, వైకాపా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. 11 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఆందోళన చేస్తుంటే వారి సమస్యలు పరిష్కారం మార్గం చూపకుండా బాధ్యతాయుతమైన పదవులలో ఉండి అంగన్వాడీలు పట్ల ఇష్టారీతిన మాట్లాడటం సిగ్గుచేటు అని చెప్పారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం అక్కచెల్లెమ్మలు అంటూ తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ వేతనం ఇస్తానంటూ మోసపూరిత హామీలిచ్చి,

మిగతా 3లో



## జెఎన్-1పై అప్రమత్తంగా ఉండండి

### జిజిహెచ్‌లో కరోనా నమూనా పరీక్షల కేంద్రం

### 150 బెడ్లు సిద్ధం చేసిన అధికారులు



ఒంగోలు, మేజర్ న్యూస్: జెఎన్-1 కోవిడ్ వేరియంట్‌ను ఎదుర్కొనేందుకు జిజిహెచ్‌లో అన్ని ఏర్పాటు చేశామని, ఆర్టీపిసిఆర్ టెస్టులు జిజిహెచ్‌లో చేస్తున్నామని, వేగంగా వ్యాపించే ఈ వెరియెంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సూచనలతో జిజిహెచ్‌లో కోవిడ్ టెస్టింగ్ షెడ్‌ను ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామని డాక్టర్ భగవాన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.తిరుమలరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.





## క్రీస్తు బోధనలు అనుసరణీయం

### టిడిపి నియోజకవర్గ సెమీ క్రిస్మస్ వేడుకల్లో దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : లోక రక్షకుడు యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయం అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామచర్ల జనార్ధన్ హాజరైయ్యారు. రెవరెండ్ జాన్ ఆగస్టీన్ క్రీస్తు జననం సందేశాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలందరికి క్రిస్మస్

మిగతా 3లో

## ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన క్యూలైన్ల నిర్మాణం, కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు కార్య నిర్వహణ అధికారి తెలిపారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి స్వామివారికి వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దేశం గర్వించదగ్గ మేధావి శ్రీనివాస రామానుజన్: ఆదెళ్ళ విజయ్ కుమార్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగార పురం నందు జెమ్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో మాథ్స్ డే ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ కమ్ డైరెక్టర్ ఆదెళ్ల విజయ్ కుమార్. స్కూల్ విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు చేసి ప్రదర్శనగా ఉంచారు. ఆ ప్రదర్శన తల్లిదండ్రులు విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరు. అతి అపార ప్రతిభాపాటవాలతో గణిత శాస్త్రంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారని మనదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన చెప్పిన రామానుజన్ అనారోగ్యంతో తన 33 వ ఏట కన్నుమూశారు. బ్రిటన్‌లో ఉన్నప్పుడు ఆరోగ్యం గురించి ఏమాత్రం లెక్కచేయకుండా గణిత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన ఇండియాకు వచ్చిన ఏడాది తర్వాత అంటే 1920 ఏప్రిల్ 26న అస్తమించారని అన్నారు.

## పేదలకు న్యాయం జరిగే వరకు అండగా వుంటా: వేగేశన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణము 33వ వార్డులో గత 70 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారిని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారులు వచ్చి స్థానికులతో ఇది ఎండోమెంట్ డిపార్ట్మెంట్ స్థలం అని చెప్పి వారిని ఖాళీ చేయాలనీ అధికారులు చెప్పటం తో వేగేశన నరేంద్ర వర్మ ప్రజల సమస్యను తెలుసుకుని వారికీ ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వారు నివాసం ఉంటున్న స్థలాలకు నివేశన పట్టాలు ఇచ్చి మీకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ విన్నకోట వీరయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా వర్షపునీరు తరలిస్తున్న రైతులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూచిన రైతులు ఎవ్వరు ఏమి పట్టించుకోకపోవడంతో జెసీబీతో తమ చేలో ఉన్న వర్షపునీరు ను తరలింపుకు చర్యలు చేపట్టారు. కర్లపాలెం మండలం పాతనందాయపాలెం గ్రామంలో మిచాంగ్ తుపాను దెబ్బకు 120 ఎకరాలు మిర్చి పంట నీట మునిగాయి. అధికారులు ,ప్రజాప్రతినిధులు వర్షపునీరు పోయేందుకు ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోకపోవడంతో గ్రామంలోని గ్రామ పెద్దలు ఆలోచన చేసి ఊరు ఉమ్మడి డబ్బులతో వర్షపునీరు పంపించేందుకు రెండు జెసిబిలతో పులక కాల్వకు మరమ్మతులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పగడం రామచంద్రారెడ్డి, రావి నరసారెడ్డి ,రావి శ్రీనివాసరెడ్డి ,కావూరి సాంబశివారెడ్డి ,రావి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ మహిళలతో దురుసుగా ప్రవర్తించిన కార్యదర్శి

- తుఫాన్ బాధితులను దూషించి పంచాయతీలో నుంచి బయటికి వెళ్ళమన్న కార్యదర్శి
- ఆర్థిక సహాయం అడిగిన ఎస్టీ మహిళలపై దౌర్జన్యం
- ఏమి చేసినా అడిగేది ఎవరు అని ధీమాలో ఉన్న అధికారి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కనగాల గ్రామంలోని తుఫాన్ ప్రభావం వలన నిరాశ్యులైన ఎస్టి కాలనీకి చెందిన కొంతమందికి ప్రభుత్వం అందించే 2500 రూ అందలేదని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఎస్టి కాలనీకి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ శివ లీల, కుంభ వెంకటేశ్వరమ్మ, కట్టా నాగేంద్రం, కట్టా సుశీల, ఇట్టా గోవిందమ్మ లు విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మా కాలనీ నుండి 34 మందిని అధికారులు పునరావస కేంద్రాలకు తరలించారు. తుఫాన్ ముగిసిన అనంతరం ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద 2500 రూపాయలు ప్రకటించింది. అయితే ఇక్కడ స్థానిక వైసిపి నాయకులు అధికారులు కలిసి 9 మందికి ఆర్థిక సహాయాన్ని అందించి మిగతా 25 మంది టిడిపికి చెందిన వారిమని ఆర్థిక సహాయం అందించలేదు అని వారు తెలిపారు. గురువారం మహిళలు అందరూ కనగాల గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఆర్థిక సహాయం ఎందుకు ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శి తెనాలి వెంకటేశ్వర్లు అడగగా మాపై దురుసుగా ప్రవర్తించి, కులం పేరుతో దూషించి పంచాయతీలోంచి తక్షణం మీరు బయటకి వెళ్లాలని అన్నారని వారు తెలిపారు. రోజు కూలి పని చేసుకొని తినేవాళ్లం మాపై పార్టీ రంగు పులిమి ఆర్థిక సహాయం రానీకుండా, మమ్మల్ని దూషించిన కార్యదర్శి వెంకటేశ్వర్లు పై అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ విషయంపై కార్యదర్శి వెంకటేశ్వర్లును వివరణ అడిగేందుకు సూర్య విలేకర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్ళగా 11 గంటలు అవుతున్న ఆఫీసులో లేకపోవడంతో ఫోన్ చేయగా ఫోను అందుబాటులో లేదు. వెంటనే ఈవోపీఆర్డి మురళి కు ఫోన్ చేయగా పర్మిషన్ తీసుకొని ఆస్పత్రకు వెళ్లాడని ఆయన చెప్పారు. విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలపై దౌర్జన్యం చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ వినియోగదారుల హక్కుల పై అవగాహన కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళ కళాశాల బాపట్ల నందు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మాల్యాద్రి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ విద్యార్థులు వినియోగారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. కార్యక్రమం లో కళాశాల సిపిడిసి సభ్యులు బెటర్ ఫర్ బాపట్ల ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ పి. సి సాయి బాబు ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగదారుల రక్షణ చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి.ఆహార పరీక్షల కోసం నమూనాలను తీసుకునే అధికారం వినియోగదారులకు ఉందని వినియోగదారుడు ఏదైనా వినియోగదారుల ఫోరమ్‌లో ఫిర్యాదు చేసినప్పుడు, ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.వినియోగదారు మరణించిన సందర్భంలో, అతని/ఆమె చట్టపరమైన వారసుడు అతని/ఆమె తరపున వినియోగదారుల ఫోరమ్‌లో ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ కె. అబ్దుల్ కాలం, వసంత, మల్లీశ్వరి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల క్రీడల్లో సత్తా చాటిన బాపట్ల విద్యార్థులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి అంతర కళాశాల క్రీడా మరియు సాహిత్య పోటీలను మూడు దశలుగా నిర్వహించారు మొదటిది వ్యవసాయ కళాశాల బాపట్ల, రెండవది వ్యవసాయ కళాశాల తిరుపతి, మూడవసారి వ్యవసాయ కళాశాల మహానందిలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో భాగంగా డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభను చూపించి కళాశాల పేరు ప్రఖ్యాతలను చాటారు మహిళా క్రీడా విభాగంలో రిమ్ జిమ్ కుమారి అనే విద్యార్థిని జావలింతలలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది .ప్రజల క్రీడా విభాగంలో అంకిత్ అనే విద్యార్థి డిస్కత్రులో ప్రథమ స్థానాన్ని షార్ట్ పుట్ త్రో లో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. సౌరవ్ అనే విద్యార్థి 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారు రాష్ట్రస్థాయి సాహిత్య పోటీలలో భాగంగా విద్యార్థి ఎక్స్టెంపుర్ స్పీచ్లో రెండవ స్థానాన్ని పొందగా హర్ష శ్రీ అనే విద్యార్థిని జానపద నృత్యంలో రెండవ స్థానాన్ని మరియు సూసన్ రాజ్ అనే విద్యార్థి భారతీయ సాంప్రదాయ వాయిద్యాల పోటీలు భాగంగా హార్మోనియం మ్రోగించి ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి అంతర్ కళాశాల క్రీడా మరియు సాహిత్య పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబ రిచిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ఇన్చార్జ్ అసోసియేటె డీన్ డాక్టర్ జి.రవిబాబు అభినందించారు క్రీడాకారులతో నిత్యము వెన్నంటి ఉండి ప్రోత్సహించిన ఓ ఎస్ ఏ డాక్టర్ ఆర్ గణేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ను అభినందించారు. రాష్ట్రస్థాయి అంతర్ కళాశాల క్రీడా మరియు సాహిత్య పోటీలలో పాల్గొన్న అవకాశాన్ని కల్పించినందుకు కళాశాల యజమాన్యానికి క్రీడాకారులు ధన్యవాదాలు తెలుపుకున్నారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులును అభినందించారు.

## పార్లమెంట్ సభ్యుల నిలుపుదాలను ఖండించిన బాపట్ల ఇండియా కూటమి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పెదనందిపాడు ఫ్లైఓవర్ ప్రాంతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను పార్లమెంట్ సభ్యుల నిలుపుదల చర్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి భాగ్యస్వామ్యం సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా సీనియర్ నా యకులు జెల్ది భాగ్య శ్రీధర్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ పార్లమెంట్ లో చోటు చేసుకున్న సంఘటనపై మోడీ సర్కార్ స్పందించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన ఇండియా కూటమి.పార్లమెంట్ సభ్యులను నిలుపుదల చేయటం దుర్మార్గమని ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి పాత్ర వేసే విధానానికి పరాకాష్టగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గుదే రాజా రావు, దళిత సంఘాల నాయకుడు కోటయ్య, బాపట్ల జిల్లా మాలమహానాడు సం ఘం అధ్యక్షులు శీలం రోజన్ బాబు, సిపిఎం నాయ కులు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సిపిఐ పార్టీ సీనియర్ నాయ కులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయ కులు శరత్ తదితర పాల్గొన్నారు.

## 412 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 412వ రోజు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.

## నేడు వైకుంఠ ద్వార దర్శనం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినం సందర్భం గా మండల పరిధిలోని వైష్ణవ దేవాల యాలు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి.స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం స్పెసిఫిక్ ఎండోమెంట్ వంశపారంపర్య ధర్మకర్తలు మానేపల్లి రఘునాధ బాబు, మానేపల్లి పార్వతి శంకర సాయి, మానేపల్లి శైలజ కుమారీల ఆధ్వర్యంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందన్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీదేవి-శ్రీ భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయి బాబా తెలిపారు.అద్దేపల్లి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో,శ్రీ సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో,శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయని దివి శేషు బాబు,బుర్లే అరుణకుమారి, తమ్మన రమేష్ బాబులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున గం 5 లకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం నిర్వహిం చబడుతుందని,అనంతరస్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని పేర్కొన్నారు.

## 11వ రోజు కొనసాగిన అంగన్వాడీల ధర్నా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్యకర్తల ధర్నాలో భాగంగా బాపట్ల పాత బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేసిన అంగన్వాడిలు.రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు అంగన్వాడీలు. రోడ్డుపై బేటాయించడంతో నిలిచిన ట్రాఫిక్.

# యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో పయనించాలి

## మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

## అమరావతి గ్రౌండ్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి సాటి మనిషికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, పాస్టర్లు సెమీ క్రిస్మస్ కేకు కట్ చేసి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల, కోసమో ఓట్ల కోసమో రాజకీయాల్లోకి రాలేదని, కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు, అణగారిన వర్గాలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు దక్కేలా చూసేందుకు రాజకీయాల్లో కొనసాగుతున్నానని అన్నారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కృషి చేస్తానన్నారు. పాస్టర్లకు, మహిళలకు ఉగ్ర నరసింహారెడ్డి దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందించిన అధికారులు

## సి.ఎస్.పురం బస్టాండ్ పరిశీలించిన ఆర్టీసి డిపోమేనేజర్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం ఆర్టీసి బస్టాండ్ ఆవరణను శుక్రవారం కనిగిరి డిపోమేనేజర్ శ్రీమన్నారాయణ పరిశీలించారు. ఇటీవల సూర్యదినపత్రికలో మురికి కుంటలా సి.ఎస్.పురం బస్టాండ్ కథనానికి స్పందించిన డిపోమేనేజర్ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈసందర్భంగా డిపో మేనేజరును కలిసి వివరణ అడగ్గా వారంరోజులలో బురదకుంటలు లేకుండా గ్రావెల్ వేయించి నీరు నిల్వకుండా చదును చేయిస్తామని అదేవిధంగా బస్టాండ్ సరిహద్దుల వరకు సర్వేచేయించి రాళ్లతో ఫినిషింగ్ వేయించనున్నట్లు ఉన్నతాధికారులకు బస్టాండ్ కాంక్రీట్ కాంపౌండ్ గురించి నివేదిస్తామని తాత్కాలికంగా నీరునిల్వ లేకుండా గ్రావెల్ మర మ్మతులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్ శ్రీమన్నారాయణ, అధికారులు, స్థానిక సిబ్బంది నారాయణ పలువురు ఉన్నారు.

# బైసాని రామకృష్ణకు డాక్టరేట్ పురస్కారం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎల్.కోట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రముఖ మోటివేషన్ స్పీకర్ బైసాని వెంకట రామకృష్ణను డాక్టరేట్ పురస్కారం వరించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పాఠశాల విద్యార్థుల సృజనాత్మక, ఉద్వేగ ప్రజ్ఞ అభ్యసనంపై చూపే ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసి మనస్తత్వశాస్త్రం నుండి పీహెచ్‌డి పూర్తి చేసినందుకు ఆయన డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నట్లు నాగార్జున విశ్వవిద్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# జగన్‌రెడ్డి అంగన్‌వాడి సమస్యలపై కళ్ళు తెరవండి

**మొదటి పేజీ తరువాయి** అవి నెరవేర్చమని కోరిన పాపానికి పోలీసు కేసులతో వేధించడం మానుకోవాలని హితవు పలికారు. అత్యధిక పని భారం, అత్యల్ప వేతనాల చెల్లింపుతో ప్రభుత్వమో, ప్రైవేటో తెలియని సందిగ్ధంలో అంగన్ వాడీలను అల్లాడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంగన్వాడీల జీతాలను చంద్రబాబు రూ.4200 నుండి 10,500లకు పెంచితే జగన్ కేవలం వెయ్యి మాత్రమే పెంచారని. అంగన్వాడిల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలన్నారు. 40 సంవత్సరాలుగా పిల్లలకు, బాలింతలు, గర్భవతులకు సేవలు అందిస్తున్న అంగన్ వాడీల పట్ల ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కుటుంబ సభ్యులను అనర్హులుగా చూపడం తగదన్నారు. అంగన్వాడి సెంటర్‌ను నిర్వహించడం తాళాలు పగలగొట్టినంత ఈజీ కాదనే విషయం ప్రభుత్వం గుర్తించాలన్నారు. 3 నెలలు ఓపిక పడితే రాబోయేది ప్రజా ప్రభుత్వమని సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించనున్నట్లు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. కార్మికుల కనీస వేతనం రూ 26,000 ఉండాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలు పెంచాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, టిడిపి మండల అధ్యక్షుడు ఇజ్రాయెల్, తెలుగు యువత ధూళిపాళ్ల హనుమంతరావు, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు: జడ్పీటిసి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విద్యారంగంలో విప్లమవాత్మక మార్పులు తీసుకొచ్చారని జిల్లా జడ్పీటీ సంఘ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటిసి గుంతక తిరుపతిరెడ్డి శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్లు అందజేస్తున్నారన్నారు చదువుతూనే పేదల జీవితాలు బాగుపడతాయని నమ్మి రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేశారన్నారు విద్యార్థులు ప్రపంచముతో పోటీపడాలని ఉద్దేశంతో ఎనిమిదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబులను అందిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రామన్ మహాలక్ష్మమ్మ, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రామన్న తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆచారి, ఎంఈఓ దాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ సలీంబాషా అధ్యక్షతన శుక్రవారం గణిత మేదావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ లెక్కలతో ముగ్గుల పోటీ మోడల్స్ తయారు చేశారు. గణిత ఉపాధ్యాయులు కే.హరి ప్రసాద్, డి.నీరజ, వై.శ్రీనివాసులు విద్యార్థులకు అనేక రకాల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







# క్రీస్తు బోధనలు అనుసరణీయం

**మొదటి పేజీ తరువాయి** శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీను, సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## – బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కొండిశెట్టి రమణయ్య



పామూరు, మేజర్‌న్యూస్: అర్హత ఉన్న ఏ ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ అవకాశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని బిజెపి నియోజక వర్గ ఇన్చార్జ్ కొండిశెటి రమ ణయ్య అన్నారు. ఎంపీడీవో వి.శ్రీనివాస రావు పర్యవేక్షణలో గురువారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కేంద్ర వికసిత్ భారత్‌సంకల్ప యాత్రలో భాగంగా గ్యాస్, ఆయుష్మాన్ భారత్, డిజిటల్ కార్డులు,రైతులకు సంబంధించిన డోన్ పరికరం, డిస్, ప్లే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సంక్షేమ పథకాలపై డిజిటల్ వ్యాన్ ప్రదర్శన, పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.


**టెండరు నోటీసు**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వై.యస్.ఆర్. క్రాంతి పథం బాపట్ల జిల్లాలో జగనన్న పాల వెల్లువ మరియు పాడి పరిశ్రమల అభివృద్ధి కొరకు వివిధ పథకముల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన మేలు జాతి పాడి గేదెలు, చూడు గేదెలు మరియు ఆవులు సరఫరా చేయుటకు అర్హత కలిగిన ఫారం ఏజన్సీలతో ఏంపెనల్మెంట్ ఏర్పాటు చేయు నిమిత్తము ఏజెన్సీ రిజిస్టర్ చేసి, కనీసము 10.సం అనుభవము కలిగి, కనీసము 10,000 పశువులు సరఫరా చేసిన ప్రఖ్యాతిగాంచిన సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా కలెక్టర్ గారి ఆఫీసు ప్రాంగణము, బాపట్ల నందు సీల్డ్ కవర్‌లో తేది 26.12.2023 సాయంత్రం 05.00 లోపు అందచేయగలరు.

**జతపరచవలసినవి**

ఏజెన్సీ రిజిస్ట్రేషన్... బ్రోచర్‌తో కూడిన సొంత ఫారం యొక్క రిజిస్ట్రేషన్, చిరునామా వివరములు. సరఫరా చేసి పశువులు ఏ ప్రాంతానికి ఏ రాష్ట్రానికి చెందినవి మరియు జాతి వివరములు లబ్ధి దారుల ఆసక్తి ప్రకారము కొనుగోలు చేయబడును. లబ్ధిదారులు కోరిన యెడల ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు, కర్ణాటక, గుజరాత్ హర్యానా రాష్ట్రములలో సొంత సంస్థలు కలిగి ఉండాలి. ఏజన్సీ యొక్క గతము లో చేపపట్టిన ప్రాజెక్టులు / సరఫరా చేసిన పశువులు/ అనుభవం వివరములు/ ఏజన్సీ యొక్క బ్యాంక్ అకౌంటు మరియు టాక్స్ చెల్లింపు వివరములు/ పాడి గేదలు, చూడు గేదెలు మరియు జాతి వారిగా కొటేషన్స్ వివరములు జతపరచవలయును.

టెండరు వేయు వారు ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆర్.డి.ఏ వారి పేరు మీద రూ.1,00,000/- లు డి.డి తీసి తేదీ. 26.12.2023 సాయంత్రం 5.00లోపు సంస్థ వివరములు, డి.డి కార్యాలయమునకు సమర్పించవలయును.

**శ్రీ బి.అర్జునరావు, ప్రాజెక్టు డైరెక్టర్**
**వై.యస్.ఆర్. క్రాంతి పథం, బాపట్ల జిల్లా,**
**ఫోన్: 7993462999, 7093405014.**

## అంగన్వాడీ కార్యకర్తల మానవహారం



కొల్లూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల నిరసన దీక్షలో భాగంగా కొల్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు నిరసన మరియు మానవహారం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేసిన కృష్ణ పశ్చిమ డెల్టా మాజీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ. ఈ సందర్భంగా మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు ను జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తల విన్నపాలు సమంజసమైనవి,కనీసం వినతిపత్రం తీసుకోవడానికి కూడా భయపడుతున్న ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పతనం ప్రారంభమైందని త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అంగన్వాడి కార్యకర్తల సమస్యలు తీరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మాజీ ఎంపీపీ కృపానందం, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి బుర్రి జగజ్జీవన్ రామ్, జనసేన పార్టీ నాయకులు కోలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలోనే విద్యార్థులకు సంక్షేమ ఫలాలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: జగనన్న ప్రభుత్వంతోనే విద్యార్థులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయని గ్రామ సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు అన్నారు.కర్లపాలెం మండలం పేరలి జడ్పి హైస్కూల్ లో 8 వ తరగతి విద్యార్థులకు ట్యాప్ లను సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు ,హెచ్ ఎం అపర్ణ ,కమిటీ చైర్మన్ సలగల ధర్మేంద్రలు అందజేశారు .ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమ్మఒడి ద్వారా ఎవరితో సంబంధం లేకుండా తల్లుల అకౌంట్ లో డబ్బులు వేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అడ హక్ కమిటీ సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఎన్జీ హోమ్ నందు ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నియన్స్ ఫెడరేషన్ నూతన బాపట్ల జిల్లా అడహక్ కమిటీ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా అడ హక్ కమిటీ అధ్యక్షులు పి. శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు ఆర్.వి. సారథి మాట్లాడుతూ పారా వెటర్నరీ సిబ్బందిని ఒత్తిడికి గురిచేస్తూ, వారి సేవలను కించపరిచే విధంగా క్లస్టర్ విధానం తీసుకొని రావటం దారుణమని, పశువైద్యాలల ఉనికిని కనుమరుగు అయ్యేలా నిర్ణయం మాకు వ్యతిరేకము అని అన్నారు.క్లస్టర్ వ్యవస్థ నుండి గ్రామీణ పశువైద్యశాలలు వాటి ఉనికి కాపాడాలని పారా వెటర్నరీ సిబ్బంది అందరూ ఈ విషయంలో రాష్ట్రమంతా ఏకతాటిపై ఉన్నారని తెలియజేశారు. ఈ విషయంలో మాపై ఉన్నతాధికారులు సరిగ్గా స్పందించకపోతే రాష్ట్ర సంఘం నిర్ణయానికి కట్టుబడి, ఏ నిర్ణయం అయినా మద్దతు ఇస్తామని తెలియజేసినారు.ఈ సమావేశంలో రాష్ట్ర సంఘ నాయకులు రంజిత, జిల్లా నాయకులు రాజేష్, పాండు రంగారావు, బి.ఆర్ వరప్రసాద్, శివ ప్రసాద్, బెనర్జీ, బి. వెంకటేశ్వరరావు, శివ సుబ్బారావు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గం అనుసరణీయం: షాలెం రాజు





అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: కరుణామయుడైన ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంను ప్రతి ఒక్కరు అనుసరిస్తూ మోక్షమార్గాన్ని పొందాలని గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ ఖైతే పల్లి షాలెంరాజ్ పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని మూల్పూరు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ ఖైతేపల్లి షాలేం రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎదుటివారిని ప్రేమించటం,ప్రేమ, దయాగుణాలు కలిగి ఉండాలని సూచించారన్నారు. తాను దేవుని ఎరిగిన వాడుగా ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ తనకున్న దానిలో ఎంతో కొంత పేదవారికి సహాయపడాలనే సదుద్దేశంతో గ్రేస్ ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు.గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పేదవారిని ఆదుకునేందుకు అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు.పేదరికంలో మృతి చెందిన వారికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ 5వేలు అందించడం జరుగుతుందని,ఎవరు ఆసరా లేని పేదవారు అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోతే అట్టివారికి సహాయ సహకారాలతో పాటు,ఇల్లు కూడా నిర్మిస్తున్నట్లు గుర్తు చేశారు. వేమూరు నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో గ్రేస్ ఫౌండేషన్ ద్వారా జరిగే సేవా కార్యక్రమాలు అందరికీ తెలిసిందేనని ఈ సంస్థ ద్వారా ఎన్నో ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు వాక్యోపదేశం చేసి క్రిస్మస్ సందేశం అందించారు. అంతకుముందు షాలెం రాజును గ్రామంలో ఊరేగింపుగా వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. కార్యక్రమంలో ఏ ఎల్ సి,ఎల్ ఇ ఎఫ్,సంఘ కాపరులు, పాస్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గాదె మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా ఐక్య క్రిస్మస్ వేడుకలు**

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ బాపట్ల పట్టణం లోని జగన్నాధపురం లో డి ఎం పల్లి యువత ఆధ్వర్యంలో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న గాదె మధుసూదన రెడ్డి.జగన్నాధపురం లో అనిల్ సారధ్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ నాయకులు గాదె మధుసూదన రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్యాండిల్స్ వెలిగించి, క్రిస్మస్ పాటల్లో పాల్గొని అనంతరం స్థానిక చిన్నారులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది.. అనంతరం స్థానిక వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు అల్లం గోపీకృష్ణ, రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు, జిట్టాస్ ఎంక్లేవ్ అధినేత జిట్టా శ్రీనివాసరావు, గోవత్రోటి విజయ్, భోగిరెడ్డి రమేష్ రెడ్డి, వైస్సార్సీపీ మహిళా నాయకురాలు జీ. గిరిజా రాణి, మారుబోయిన శ్రీనివాసరావు, డేగల రవి రెడ్డి, స్థానిక యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బట్టు మల్లి, పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు,బట్టు మల్లికార్జున రావు 47వ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం భట్టిప్రోలు నుండి పార్టీ శ్రేణులతో కలిసి మంగళగిరి కార్యాలయానికి వెళ్లిన మల్లికార్జున రావు(మల్లి)కు, తెలుగుదేశం పార్టీకార్యాలయం లో మాజీ మంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగ జరిగాయి.ఆనంద్ బాబు కేకును కట్ చేసి,మల్లిని ఆశీర్వదించి,రానున్న ఎన్నికలలో పట్టుదలతో పనిచేసి భట్టిప్రోలు మండలం తదితర ప్రాంతాలలో అధిక మెజార్టీ సాధించే విధంగా కృషి చేయాలని ఆనందబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాదు,మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందర రావు.బాపట్ల పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి కిషోర్ బాబు వేమూరు నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు బోరుగడ్డ ఆనంద్ బాబు, వేమూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కన్నెగంటి సురేష్, భట్టిప్రోలు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి: యార్లగడ్డ గోపి



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా లోని కలెక్టర్ కార్యాలయం ముందు గడిచిన రెండు రోజులుగా సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తమ సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి. ఈ సందర్భంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్న న్యాయమైన డిమాండ్ లైన సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్నటువంటి అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయటం. హెచ్.అర్ పాలసీ అమలు చేయడం. గౌరవ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి, సమాన వేతనం అమలు చేయడం. పదవీ విరమణ వయసును పెంచడం. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ను మంజూరు చేయడం. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయటం. ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించే విధంగా చూడటం వంటి వాటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు మండల ప్రెసిడెంట్ దేవరపల్లి అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళుతున్న బ్యాంక్ మేనేజర్ కు సత్కారం



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ గా పని చేస్తూ పదోన్నతి పై వెళుతున్న చిట్టిమడుగుల శేషగిరిని బ్యాంకు సిబ్బంది,సొసైటీ సిబ్బంది శుక్రవారం బ్యాంకు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బివి సౌజన్య మాట్లాడుతూ వేమూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ గా శేషగిరి అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందారని కొనియాడారు. ఆయన పని చేసిన కాలంలో రుణాల రికవరీలో బ్యాంకు జిల్లాలోనే ప్రథమ స్థానంలోకి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు.చీఫ్ మేనేజర్ శేషగిరి మాట్లాడుతూ 2019లో బ్యాంక్ మేనేజర్ గా వేమూరు లోనే బాధ్యతలు చేపట్టి సెంట్రల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ గా కూడా ఇక్కడే కొనసాగానన్నారు.బ్యాంకును రికవరీలో జిల్లాలోనే ప్రథమ స్థానానికి తీసుకెళ్లి బ్యాంకు పురోభివృద్ధికి పనిచేసినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు.బ్యాంకు ఏజీఎంగా పదోన్నతి పై వెళ్లినప్పటికీ ఈ ప్రాంతానికి అందుబాటులో ఉంటూ తన సేవలందిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు సూపర్వైజర్ తాతా పూర్ణచంద్రరావు, సిబ్బందిదేవకి, వనజాక్షి,దేవి,వేమూరు, వరాహపురం,పెరవలి,పిఎసిఎస్ కార్యదర్శులు భూపతి శామ్యూల్,అన్నవరపు సురేష్,వై నాంచారయ్య, పవన్, మామిడాల సాయి, కారుమూరు అపరంజి, కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో సెమీ క్రిస్మస్ వేడుకలు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలోగురువారం A.E.L.C చర్చినందుసెమీ క్రిస్మస్ వేడుకలకు ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజుని ఆహ్వానించి గ్రామ సంఘస్తులు, యువకులు ఆయన్ని సత్కరించి ఆయన చేస్తున్న సేవలు కొనియాడారు, ఈకార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందేల సురేష్ మూల్పూరు సీతయ్య పచ్చిగళ్ళ అనిల్ ఎలిచర్ల సురేష్ నల్లూరి రవి మరియు కొల్లూరు గ్రామస్తులు సంఘ పెద్దలు మరియు యూత్ పాల్గొన్నారు.

**భార్గవి హైస్కూల్లో....**



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందాయపాలెం గ్రామంలోని భార్గవి హైస్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖ సమాజసేవకులు మోపర్తి జాన్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ విశిష్టతను వివరించారు.అనంతరం విద్యా సంస్థ అధినేత పేరాల వెంకట సురేష్ మోపర్తి జాన్ సన్మానించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మందపాటి పరమానందకుమార్ ,ప్రిన్సిపాల్ బాపట్ల లక్ష్మి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేవుని ప్రేమ కలిగి ఉండాలి: మాజీ ఎంపీపీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ దేవుని ప్రేమ కలిగి ఉండాలని కర్లపాలెం మాజీ ఎంపీపీ మాడా వెంకట రత్నం పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని యాజలి, చింతాయపాలెం గ్రామాల్లోని దళిత క్రైస్తవులకు నూతన వస్త్రాల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లమోతు వారి పాలెం గ్రామ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాడా సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ కేకులు కట్ చేసి గ్రామస్తులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొప్పలపూడి వెంకట అప్పారావు ,మాడా శ్రీనివాసరావు, షేక్ మౌలాలి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. అదేవిధంగా బాపట్ల పాత బస్టాండ్ కూడలిలో ఆటో వర్కర్స్ కు యూనిఫామ్ లు పంపిణీ చేశారు .కార్యక్రమంలో యూనియన్ నాయ కులు వైవాసు బుచ్చిరాజు ,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్, కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అంగన్వాడీ ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి కి నిరసన గా సిఐటియు ఆధ్వర్యంలో రాస్తా రోకో చేపట్టడం జరిగిందని సిఐటియు నాయకులు బి అగస్టీన్ అన్నారు.మండల కేంద్రమైన చుండూరు లో 11వ రోజు అంగన్వాడీ లు చేపట్టిన రాస్తారోకో సందర్భంగా ఆగస్టీన్ మాట్లాడుతూ అంగన్వాడీ లు గత 11 రోజులుగా శాంతి యుతంగా నిరసన తెలియ జేస్తున్నారని, ఈ ప్రభుత్వాని కి చీమ కుట్టినట్టు కూడా లేదని,కనీసం సీఎం పుట్టినరోజు గదా అంగన్వాడీ లుకు ఏదయినా తీపి కబురు వస్తుందేమో నని ఆశపడ్డారన్నారు. కానీ వారిని నిరాశ పరిచారని అగస్టీన్ అసంతృప్తి వ్యక్తంజేశారు. కార్యక్రమం లో ప్రాజెక్ట్ యూనియన్ కార్యదర్శి కామేశ్వరి,పి.నాగేంద్రమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హైస్కూల్ వేదిక జిల్లా స్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 23న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన స్థానిక మున్సిపల్ హై స్కూల్లో జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పివిజే రామారావు పేర్కొన్నారు. ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రధమ స్థాయి విజేతలుగా నిలిచిన వారు ఈ ప్రదర్శనలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల ఉప విద్యాశాఖ అధికారులు ఆర్ శ్రీనివాసులు ,వెంకటేశ్వర్లు బాపట్ల మండల విద్యాశాఖ అధికారులు ,జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ , జిల్లా అప్కాస్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, సికిందర్ మీర్జాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అద్వితీయ మేధాశక్తి శ్రీనివాస రామానుజన్: కె వి ఎల్ ఎన్ ఆచార్యులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజ నీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు. శ్రీ శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకల్లో భాగంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గణిత శాస్త్ర విభాగంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నటువంటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్రం పై మంచి పట్టును సాధించాలని, ఏ రంగంనైనా మీరు రాణించాలన్న గణిత శాస్త్ర పరిజ్ఞానం తప్పనిసరి అని అన్నారు.నేటి విద్యార్థులు శ్రీ శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని అత్యున్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ కె.వి.ఎల్.యన్. ఆచార్యులు మాట్లాడుతూ వ్యక్తిగా ఆయన లేకపోయినా అద్వితీయ మేధా శక్తిగా ఆయన అందించిన గణిత శాస్త్ర సిద్ధాంతాలు అజరామరంగా నిలిచాయని అన్నారు. పేదరికం పరిహసిస్తున్నా గణిత శాస్త్రం పై మక్కువ మాత్రం శ్రీనివాస రామానుజంకి ఏమాత్రం తగ్గలేదని ప్రతిభ,పట్టుదల,ప్రజ్ఞల సాకార స్వరూపమని తెలుపుతూ అపురూప సిద్ధాంతాల సాధనకు అహర్నిశలు కృషి చేసిన అద్వితీయ మేధాశక్తి శ్రీ శ్రీనివాస రామానుజమని డాక్టర్ ఆచార్యులు కొనియాడారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణిత శాస్త్ర విభాగం సాధించి నటువంటి విజయాల ను సీనియర్ అధ్యాపకులు ఎన్ కరుణాకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు మరియు ఇతర గవర్నింగ్ బాడీ సభ్యులు అధ్యాపకులకు మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దరిశిలో స్థంభించిన రాకపోకలు



దర్శి, మేజర్‌న్యూస్: అంగన్ వాడీల సమ్మె, ఉధృతంగా కొనసాగుతుంది. ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ వద్ద వైసిపి ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సి.యం డౌన్, డౌన్ అని పెద్ద ఎత్తున నినాదాలతో మధ్యాహ్నం ఒంటి గంటకు గడియారపు స్థంబం వద్దకు వచ్చి వాహనాల రాకపోకలను అడ్డుకోవడంతో ట్రాఫిక్ స్థంభించి పోయింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ రాస్తారోకోకి అంగన్ వాడీ యూనియన్ నాయకురాలు బాదిరెడ్డి అచ్చమాంబ, చైతన్య భారతి మాట్లాడుతూ వాలంటీర్లకు వేతనాలు పెంచిన ప్రభుత్వం మాకు ఎందుకు పెంచదని, తాళాలు పగల కొట్టిన సచివాలయం వారిపై కేసులు పెట్టినా ఎందుకు అరెస్టు చేయలేదని, ప్రభుత్వ అధికారులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ మీ పోరాటం న్యాయం అయిందని సమ్మె పట్టుదలతో 11 రోజుల నుంచి బెదింపులు, వత్తిడిలకు లొంగకుండా తెగువతో పోరాడుతున్న మీకు వ్యవసాయ కార్మికులు అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ రాస్తారోకోకి ప్రజా సంఘాల నాయకులు ఉప్పు నారాయణ, గర్నిపూడి సామ్యేల్, రంగనాయకులు, బోడపాటి హనుమంతరావు, లక్ష్మీదేవి, సుబ్బమ్మ, నాగమణి, శాంతమ్మ, విశ్వవాణి, అంజమ్మ, పద్మావతి, అనిత, విశ్రాంతమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఘనంగా రామానుజన్ డే వేడుకలు నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా పేరుపొందిన శ్రీ రామానుజన్ జన్మదిన వేడుకలు సందర్భంగా అసెంబ్లీని ఏర్పాటు చేసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులుపి. సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అన్ని తరగతుల విద్యార్థులకు క్విజ్, మోడల్ మేకింగ్ మొదలైన పోటీలను విద్యార్థులకు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తరువాత రామానుజన్ నెంబర్ గా పిలవబడే 1729 నెంబరు 600 మంది విద్యార్థులను కూర్చుండబెట్టి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.ఎస్. రఘురాం , ఉపాధ్యాయులు: పి.బి శర్మ, అన్వర్ భాష, విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## చిరుధాన్యాలను భవిష్యత్ ఆహారంగా మార్చడం అవసరం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మానవులు పండించిన తొలినాటి పంటలలో చిరుధాన్యాలు ఒకటి మాత్రమే గాక పోషక సమృద్ధికి అవి ముఖ్యమైన వనరుగా డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు వివరించారు. విలువ జోడించిన చిరుధాన్యాల ఉత్పత్తులపై మహిళలకు ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ సోమేశ్వర రావు చిరుధాన్యాల ఉత్పత్తుల లాభాల గురించి వాటి పోషక విలువలను గురించి డ్వాక్రా మహిళలకు తెలియజేశారు. డాక్టర్ విమల బీర పలు చిరుధాన్యాల ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని మహిళలకు చూపించడం జరిగింది. మహిళలు తయారు చేయబడిన పదార్థాలను తిని వాటిని చేసుకునే పద్ధతులు తెలుసుకొని వారు కూడా ఒక చిన్న ఉపాధి పెట్టుకోవాలని ఒక తలంపుని అందరికీ తోడుగా చిరుధాన్యాలను భవిష్యత్తు ఆహారంగా మార్చడం నేటి తక్షణ అవసరమని డాక్టర్ విమల బీర వ్యక్తపరిచారు. గ్రామ వికాస్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులైన జాకబ్ డ్వాక్రా మహిళలకు లగు ఉపాధులు పెట్టుకోవడానికి లోన్స్ ఇవ్వబడుతున్నాయి కనుక వారు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మహిళలను కోరారు. ఈ శిక్షణకు ఆచార్య ఎన్. జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ విభాగం నుంచి ఆర్థిక సహకారం ఇవ్వబడింది అని తెలియజేశారు.

## అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీల్లో గెలుపొందిన నగరం కళాశాల విద్యార్థులు



నగరం, మేజర్‌న్యూస్: ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థులు అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనపర్చి పలు బహుమతులు గెలుపొందారు. ఈ నెల 18-20 తేదీల్లో గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 20 కిలోమీటర్ల నడకలో కళాశాలకు చెందిన ద్వితీయ బిఏ విద్యార్థిని బి. నాగతేజస్విని ప్రథమ బహుమతి గెలుపొందారు. పోల్‌వాల్ట్‌లో ఎంపీసీ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎం. సుదీప్ తృతీయ బహుమతి పొందగా, ట్రిపుల్ జంప్‌లో బి. నాగతేజశ్వి, డి. నాగజ్యోతి, ఎం. సుదీప్, కె. జనార్ధన్‌లో తృతీయ బహుమతి పొందారు. గెలుపొందిన విజేతలకు బహుమతులందజేసి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకర్‌రావు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ ప్రసన్నబాబు, పిడివి. సాంబమూర్తి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీలో కృష్ణారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: పార్లమెంట్ భద్రత వైఫల్యాలపై పార్లమెంట్లో చర్చ చేపట్టాలని కోరిన ఇండియా కుటమికి చెందిన 146 మంది లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం 28 పార్టీల చెందిన ఇండియా కూటమి నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్లమెంట్ వద్ద నిరసన ర్యాలీ చేపట్టినట్లు యువజన ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ రెడ్డి పాల్గొనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రాజు, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు లక్కరాజు రామారావు, బిఆర్ గౌస్ తదితర నాయకులతో కలిసి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి తన మిత్రబృందం తో కలిసి పాల్గొన్నారు.

## 26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర' విజయవంతంగా చేపట్టాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 26వ తేదీ నుంచి జనవరి 9వ తేదీ వరకు మండల పరిధిలోని ఉన్న సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేపట్టాలని ఎంపీడీవో కే.జలజాస్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో సచివాలయం నందు సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, ఎంపిటిసి బత్తిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గ్రౌండ్ ఎంపిక చేసినట్టు ఎంపీడీవో తెలిపారు. అయితే ఖోఖో, వాలీబాల్, షటిల్, కబాడీ కోర్టును ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, పిటి బాలకృష్ణ పాల్గొన్నారు.



# అంగన్వాడీల ఉద్యమం ఉధృతం

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న నిరసన కార్యక్రమం ఉధృతంగా మారింది. వివరాల్లోకి వెళ్తే కంభం పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ పరిష్కరించాలంటూ మానవహారం నిర్వహిస్తుండగా స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్థానిక పోలీసులకు అంగన్వాడీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులపై అంగన్వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ 11 రోజుల నుండి శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే మమ్మల్ని అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం ఇచ్చే జీతాలు మాకు సరిపోవట్లేదని కనీసం అంగన్వాడి భవనాలు ఒకటి కూడా సొంత భవనాలు లేవని వాటికి మూడు వేల నుండి అయిదు వేల వరకు అద్దెలు చెల్లిస్తున్నామని మరియు కరెంట్ బిల్లులు కూడా మా జీతాల్లోనే కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మాకు నెలకు రూ.26వేలు జీతాలు పెంచడంతోపాటు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడివిటీ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు సీఎం జగన్ చేయూత

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బ తిన్న పంటలకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయిస్తూ చేయూతనందిస్తున్నారని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. స్థానిక రైతు భరసో కేంద్రం వద్ద శుక్రవారం రైతులకు కరణం బలరాం చేతుల



మీదుగా సబ్సిడీపై విత్తనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కరణం బలరాం మాట్లాడుతూ 80 శాతం రాయితీపై తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతులకు విత్తనాలు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, బోయిన కేశవులు, బుర్ల సాంబశివరావు, బుర్ల మురళీకృష్ణ, గవిని నారాయణ, పర్వత నేని శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, బక్క శివనాగులరెడ్డి, చావలి వాసు, కోటి రవి, తేళ్ళ మోషే, దడ్డు మార్క్, సజ్జ చంద్ర, బండారు జ్వాల, వల్లు శ్రీహరి, జంగిలి రామారావు, దేవరపల్లి అబ్రహాం, బక్క శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్, ఏడీఏ ఇఫ్రాయిన్, ఏవో సుతి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టుకు మైనంపాడు క్రీడాకారులు ఎంపిక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 67వ అంతర్ జిల్లాల టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రకాశం జిల్లా పురుషుల జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. ఈ జట్టులో మంచి ప్రతిభ కనబరిచిన మైనుపాడు హైస్కూల్ కి చెందిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి హాకీ జట్టుకు ఎంపిక చేశారని పిఇటి తిరుమల చెట్టి రవికుమార్ (హాకి రవి) తెలిపారు. బాలురు అండర్ 14 విభాగం నుండి దాసరి అశోక్, గుంటుపల్లి కైలాష్ కుమార్ అండర్ 14 మహిళల విభాగం నుండి తన్నీరు కావ్య, అండర్



17 విభాగంలో నూకతోటి విజయరాజ్ ఎంపికయ్యారు. వీరు ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ జాతీయ స్థాయి హాకీ పోటీలకు మైనంపాడు హైస్కూల్ నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక అయినందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో జరిగే 67వ జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారని ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె.వనజ తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు రాస్తారోకో

కనిగిరి, మేజర్‌న్యూస్: సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన నిరసనలో భాగంగా శుక్రవారం పట్టణంలోని చర్చి సెంటర్లో అంగన్వాడీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి ప్రధాన వీధులలో నిరసన ర్యాలీ చేపట్టారు. రాస్తారోకో కార్యక్రమాన్ని ఉద్దేశించి



యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్వాడీల వేతనాల పెంపుదలతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచిపోవడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని, నిరంకుశ ధోరణి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు మాట్లాడుతూ హక్కులను కాల రాసేలా ప్రభుత్వ తీరు ఉందని ఇది సరికాదన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్స్ ని మెయిన్ సెంటర్స్ గా అప్గ్రేడ్ చేయాలని, మినీ అంగన్వాడీ వర్కర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వాలని,ప్రభుత్వమే కేంద్రాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని, సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, మనోరంజిత, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 8వ తరగతి చదువు చున్న 22 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన టాబ్ లను ప్రధానోపాధ్యాయులు భవనం



బద్రిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని ఉచితం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు టాబ్‌లను కేవలం పాఠ్యాంశములకు మాత్రమే వాడాలని, గత విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వము డిజిటల్ విద్యాను అభివృద్ధి చేయాలని ఉచితంగా కోట్లాది రూపాయల విలువ గల ట్యాబ్‌లను ఉచితంగా అందజేస్తున్నారని, తల్లిదండ్రులు, సంరక్షకులు కూడా భాధ్యతగా సూచనలు పాటించాలని, ట్యాబ్ వెనుకవైపు గల బార్ కోడ్ సీరియల్ నెంబరు స్టిక్కర్ను ఎట్టి పరిస్థితులలో తొలగించరాదని, ట్యాబ్ కేవలం విద్యార్థుల కొరకు ప్రభుత్వం బైజూస్ యాప్ ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకోవడం, నేర్చుకొనే నిమితం కొరకు మాత్రమే ఇవ్వడం జరిగినదని, రెగ్యులర్‌గా వినియోగించే స్మార్ట్ ఫోన్ల మాదిరిగా ఏమి కావాలంటే అవి యూట్యూబ్, వాట్సాప్, ఫేస్బుక్ వంటి విద్యేతర మాధ్యమాలను చూడటానికి ఉద్దేశించింది కాదని, ఈ ట్యాబ్ ను ఇతర సమాచారం కోసం వినియోగిస్తే విద్యార్థుల చైల్డ్ ఐడి ద్వారా తెలిసిపోతుంది. ట్యాబ్‌ను 10వ తరగతి వరకు వినియోగించుకోవాలి కావున ఎటువంటి డ్యామేజ్ కాకుండా చాలా జాగ్రత్తగా భద్రపరచుకొనే విధంగా విద్యార్థులను గమనించాలి. ఒక వేళ డ్యామేజ్ అయినా పోగొట్టుకొనిన సందర్భంలో పూర్తి భాద్యత మీరే వహించి సదరు ఖరీదు చెల్లించ వలసి ఉంటుందని, ట్యాబ్ పొందిన తదుపరి మీ పిల్లలు పాఠశాలకు, రెగ్యులర్ రాకుండా డ్రాపొట్గా గాని, పూర్తిగా పాఠశాల నందు పేరు తొలగించిన సందర్భంలో తిరిగి ప్రధానోపాధ్యాయుల వారికి విధిగా అప్పగించవలెను. ట్యాబ్ నందు టెక్నికల్ సమస్య ఏదైనా వచ్చినచో తెలియచేయాలి గాని మీరు స్వంతంగా రిపేరును వేరే వారితో ఎట్టి పరిస్థితులలో చేపించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం, కమురున్నిసా బేగం పాల్గొన్నారు.

# డాక్టర్ పాలేటి రామారావు ఔధార్యం

చీరాల, మేజర్ న్యూస్: మాజిమంత్రి డాక్టర్ పాలేటి రామరావు క్రైస్తవ పేదల పట్ల తన ఔధార్యాన్ని చాటుకుంటూ నూతన వస్త్రాలను బహుకరించారు. స్థానిక శాంతినగర్‌లోని సెయింట్ మ్యాథ్యూస్ లూథరన్ చర్చిలో శుక్రవారం డాక్టర్ పాలేటి రామారావు సూచనల మేరకు పలువురు నాయకులు పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, పేదలకు నూతన వస్త్రాలు అందజేయడం పట్ల



పలువురు ప్రముఖులు డాక్టర్ పాలేటి రామారావును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక ఐక్య క్రిస్టియన్ జేఏసీ వ్యవస్థాపకులు గుమ్మడి ఏసురత్నం, పైనం విల్సన్, పోలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రాజెక్టు కార్యాలయం నందు శుక్రవారం 11వ రోజు సమ్మె జరిగినది. ఈ సమ్మెకు జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు పెంట్యాల కల్పన హాజరై మాట్లాడుతూ అంగన్వాడీలు సెంటర్ల నందు పిల్లలు, గర్భవతులు, బాలింతలు ,చూసుకోవటమే కాక ఇంటి వద్ద శ్రామిక మహిళ శక్తిగా ఉండి పనివాళ్ళుగా పనిచేస్తున్న నేటికీ ప్రభుత్వము చాలీచాలని జీతాలతో సరిపెడుతుందని అన్నారు. ప్రభుత్వానికి ఆర్థికంగా భారము లేనివి ఒప్పుకొని జీవోలు విడుదల చేయడం కరెక్ట్ కాదని, వారికి కావాల్సింది తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రధాన డిమాండ్ల మీదే సమ్మెకి దిగారని వారన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి, కానీ ఐదు సంవత్సరాలు ముగించుకొని వెళు ‿న్నారు తప్పక అంగన్వాడీలను పట్టించుకోవటం లేదని వారిని బజారుపాలు చేశారని, 11 రోజులు సమ్మె జరుగుతున్న ప్రభుత్వం దిగి రాకుండా కాలయాపన చేస్తున్నారని, ఈ కాలయాపన ఎల్లప్పుడూ ఇలాగనే ఉండదని, వచ్చేది ఎన్నికల సీజన్ కాబట్టి ఇప్పటికైనా మేల్కొని వారికి న్యాయం చేయాలని వారు కోరారు లేకపోతే రాబోయే ఎన్నికలలో వారు ప్రత్యమ్మయ బాట పట్టవలసి వస్తుందని దూయ పుట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కే.శ్రీనివాసులుకి డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఆ తర్వాత అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటి యునాయకులు రాయల మాలకొండయ్య, మానవ హక్కులరాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే గౌస్ బాషా, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి, సిహెచ్ రఫియా, సోము వెంకట శ్రీలక్ష్మి, అనిశెట్టి నారాయణమ్మ, గొర్రెముచ్చు సలోమి, గ్యారఈశ్వరమ్మ, దమ్ము పద్మావతి, బిజ్జం విజయలక్ష్మి, ఏ.పెద్దక్క, రెడ్డంతిరుపతమ్మ, అనురాధ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను మోసం చేస్తే ఊరుకోం

కారంచేడు, మేజర్ న్యూస్: అంగన్‌వాడీ కార్యకర్తలకు మోసం చేస్తే చూస్తూ ఊరుకోం అని సీఐటీయూ జిల్లా నాయకుడు పి కొండయ్య హెచ్చరించారు. స్థానిక కాల్వ సెంటర్ వద్ద శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళనను విరమించే ప్రయత్నం చేయగా అంగన్‌వాడీ కార్యకర్తలు చలించకుండా రోడ్డుపై బైఠాయించి తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటామని అంగన్‌వాడీ కార్యకర్తల అధ్యక్షురాలు అనిత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలు అంగన్‌వాడీలున్నారు.



# పార్లమెంట్‌పై దాడిని కనిపెట్టలేని ప్రధాని మోడీ

**146 మంది ఎంపీల సస్పెన్షన్ హేయం**
**బిజెపిని ఓడించటమే లక్ష్యంగా ఇండియా కూటమి పని చేస్తోంది**
**సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకుల నిరసన**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పార్లమెంటులో జరుగుతున్న దాడిని కనిపెట్టలేని ప్రధాని దేశ ప్రజలను ఏ విధంగా రక్షిస్తాడని సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీల నాయకులు ధ్వజమెత్తారు. అ ప్రజాస్వామ్యక పద్ధతిలో ఇండియా కూటమికి చెందిన 146 మంది ఎంపీలను పార్లమెంట్ నుండి బహిష్కరణ వేటు కు నిరసనగా సిపిఐ సిపిఎం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు లోని అద్దంకి బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే పార్లమెంటులో దాడి జరిగిందని అన్నారు. దానికి సమాధానం చెప్పాల్సిన ప్రధాని అందుకు విరుద్ధంగా ఇండియా కూటమికి చెందిన ఎంపీలపై వేటు వేయటం దుర్మార్గమన్నారు. పార్లమెంటులో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బిల్లులను పాస్ చేయించుకునేందుకు బిజెపి నియంతృత్వ పోకడలతో ఎంపీలను బహిష్కరణకు గురిచేసింది అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో మోడీ దేశానికి దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కు అప్పనంగా అప్పగించడమే లక్ష్యంగా మోడీ పాలన సాగిందన్నారు. కేంద్రంలో బిజెపిని ఓడించటమే లక్ష్యంగా దేశంలోని 28 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి అన్నారు. వచ్చే ఎన్నికలలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ప్రజలు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ పార్లమెంటులో మూడు జిల్లా భద్రత ఏర్పాట్లు ఉంటాయన్నారు. అటువంటి భద్రత ఏర్పాట్లను అధిగమించి వ్యక్తులు పార్లమెంటులోకి చొరపడ్డారంటే అది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అన్నారు. మైసూర్ కు చెందిన బిజెపి ఎంపీ ఇచ్చిన లెటర్ తోనే ఆగంతకుడు పార్లమెంట్లోకి ప్రవేశించి దాడి చేశారని గుర్తు చేశారు. పార్లమెంటులో దాడి వెనుక బిజెపి రాజకీయ కొట్ట ఏంటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. అప్రజస్వామిక పద్ధతిలో ఎంపీల పై బహిష్కరణ వేటు వేసింది అన్నారు. కేవలం కార్పొరేట్ అనుకూల బిల్లులను ఆమోదం చేసుకునేందుకు బిజెపి ప్రభుత్వం ఎంపీలపై వేటు వేసింది అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపి ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, పి గోపి, జి గోపి, జి బాలకోటయ్య, ఎం లక్ష్మి, సిపిఎం నాయకులు రమేష్, చీకటి శ్రీనివాసరావు, వి బాలకోటయ్య, కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 24న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసు లురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి శుక్ర వారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంట లకు నగరంలోని రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11కి సంతపేటలోని రాజమ్మ వైద్యశాల ఆవరణలో జరుగు ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 12.30కి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక కార్యక్ర మాల్లో పాల్గొంటారు. 8.30కి ఒంగోలులో జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్టమస్ సందర్భంగా నిర్వహించు కాండిల్ సర్వీస్ కార్య క్రమంలో పాల్గొంటారు. రాత్రి 9.30కి తిరిగి కార్యాలయంలో మాగుంట కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 25వ తేదీన ఉదయం 9 గంటలకు ఒంగోలులోని గాంధీ రోడ్డులోని గీతా మందిరం బ్రహ్మశ్రీ పొన్నూరు వెంకట శ్రీనివాసులు నిర్వహించు శ్రీ గోదాదేవి తిరుప్పావై ప్రవచన కార్యక్రమంలో పాల్గొంటారు. 9.30కి టంగుటూరులో దివంగత పోతుల చెంచయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## యేసు క్రీస్తు బోధనలు ఆచరణీయం:ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రేమ, శాంతి, సోదరభావంతో జీవించాలని యేసు క్రీస్తు చేసిన బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం ఆధ్వర్యంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకు కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎంపిపి దంతులూరి ఆర్థిక సహకారంతో పాస్టర్లకు దుస్తులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, ఎంపిడిఓ జె.మల్లిఖార్జునరావు ,సింగిల్ విండో అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, డాక్టర్ పి.మురళీకృష్ణ, మూలే మాలకొండారెడ్డి ,దంతులూరి కరుణాకర్, కె.మోహన్ రావు, ఈఓపీఆర్డీ ఓ.అన్నమ్మ, దేవకీ వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాయకులురెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, పాస్టర్లు పాల్గొన్నారు.

# నారాయణ సివో, ఒలంపియాడ్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ వలి బహుమతులు ప్రదానం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని లాయర్ పేటలోని నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ సిఓ, ఒలంపియాడ్ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ నాగూర్ వలి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో నిత్య జీవితంలో గణితం ప్రాధాన్యతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ, 2012 నవంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ వంటి పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి బంగారు, రజిత, కాంస్య పథకాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా నారాయణస్కూల్స్ ఏజియమ్ శ్రీ పెద్దిరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 23న శ్రీగిరిలో మహా గోవింద నామ సంకీర్తన మహాయజ్ఞం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వ దినాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్త బృందాలచే 108 గోవింద నామాల సంకీర్తన మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. గోవింద నామాల సంకీర్తన మహా యజ్ఞం ఉదయం 5 గంటలకు ప్రారంభమవుతుంది. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవలో ఎక్కువ మంది భక్తులకు పాల్గొనే అవకాశం కల్పించే లక్ష్యంతో గోవింద నామాల సంకీర్తన మహా యజ్ఞం పేరిట నూతన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపకు.. అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

**ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాల సమర్పణ...**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలుకు చెందిన సాయి కుమార్ అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పేస్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం భారతదేశం గర్వించదగ్గ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాలేజి సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఏఓ యం.రమణ బాబు, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి యం.రవీంద్ర, గణిత అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన కృషిని, పరిశోధనలను కొనియాడారు.

# ఆర్టీసి ఉద్యోగులపై డిపిటివో వేధింపులు ఆపాలి

**జిల్లాలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలి - ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్న ఆర్టీసి డిపిటివోపై చర్యలు తీసుకోవాలని ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. జిల్లాలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్న ప్రజా రవాణా అధికారి (డిపిటివో) చర్యలకు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని డిపోలలో శుక్రవారం ధర్నాలు జరిగాయి. ఒంగోలు డిపో కమిటి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాకు డిపో సెక్రటరీ జీ. మాధవరావు అధ్యక్షతన వహించారు. ఈ ధర్నాను ఉద్దేసించి రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌టిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించమని అడిగితే, సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. వెంటనే పొదిలి డిపో ఎస్‌టిఐపైన చర్యలు తీసుకో వాలన్నారు. పనిష్మెంట్‌లు ఇచ్చే విషయంలో తీవ్రమైన వివక్ష చూపిస్తున్నారు. మద్యం కేసులలో 104 రీడింగు వచ్చిన సూపర్వైజరుపైన ఎలాంటి చర్యలు చేపట్ట కుండా, కండక్టర్‌లు డ్రైవర్‌లుకు 30 కన్నా తక్కువ వచ్చిన వారిని ఈ డిపో నుండి ట్రాన్స్ఫర్‌లు చేశారు. కానీ 104 రీడింగ్ వచ్చిన వారిని ఒంగోలు డిపోలోనే ఉద్యోగం చేపిస్తున్నారు. సూపర్ వైజరుకు రిలీవింగ్ టైం పూర్తి అయినప్పటికీ పేరెంట్ యూనిట్‌కు పంపకుండా, ఒక మహిళా కండక్టర్‌కు రిలీవింగ్ టైం 2024 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ ఆమెను పేరెంట్ డిపోకు బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.

ఈ వివక్ష మానుకోవాలని అన్నారు. జోనల్ ప్రెసిడెంట్ వాకా రమేష్ ప్రసంగిస్తూ ఇతర జిల్లాల డిపిటివోలు ఉద్యోగుల అప్పీల్స్ సానుకూలంగా పరిష్కరిస్తే ప్రకాశం డిపిటివో గత 2 సం.లుగా ఒక్క అప్పీల్‌ను కూడా పరిష్కరించ లేదు. ఈజిల్లాలో డిజిటల్ డ్యూటీ చార్ట్‌లు వేయించ లేదు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ స్వరూప రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు పైనీడు శ్రీను, పోటు సుబ్బారావు, జిల్లా పబ్లిసిటి సెక్రటరీ కె. రామకృష్ణ, ఒంగోలు డిపో చైర్మన్ జీ. నాగరాజు, డిపో ప్రెసిడెంట్ ఎం. వెంకట్రావు, ఒంగోలు డిపో నాయకులు సంజాని, ఎం. సీతారామయ్య, ఎం. ఆనందరావు, కె. రఘు రామ్, జయమ్మ, ఆదిలక్ష్మి, మాధవి లత, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జెసీ శ్రీనివాసరావు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ కే.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ కే.శ్రీని వాసు లు హాజరై 130 అర్జీలను స్వీకరించారు అనంతరం అక్కడకక్కడే వచ్చిన అర్జీలను పరిష్కార దిశగా ఆయా సంబంధిత అర్జలకు అధికారులను పిలిపించి పరి ష్కరించేందుకు త్వరలో చూపాలని తెలిపారు రాళ్లపల్లి, గన్నవరం, మొగులూరు, వెలిగండ్ల, పంచా యతీలలో సమస్యలతో కూడిన అర్జీలను స్వీకరించా రు.

1. గుడిపాటిపల్లి పంచాయతీలో 2005లో పట్టాలు ఇచ్చారని నేటికీ ఎంతోమంది ఎమ్మార్వోలు మారినప్పటికీ పట్టాదారులకు ఆ పొలాల చూపలేదని జెసి దృష్టికి దళిత నాయకులు గోన దానయ్య తీసుకురాగా వెంటనే స్పందించిన జేసి వారం రోజులు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

2. కంకణంపాడు గ్రామపంచాయతీలో ఉన్న గ్రామకంఠం సర్వే నంబర్ 337/2లో నాలుగు సెంట్ల గ్రామకంఠ స్థలాన్ని వైసీపీ నాయకుల అండదండలతో గ్రామంలో కొందరు ఆక్రమించి రూములో ఏర్పాటు చేశారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

3. మొగులూరు పల్లి గ్రామంలో గత 50 సంవత్సరాలు క్రితం ఆ గ్రామానికి చెందిన ఎస్టీ కులానికి చెందిన సర్వేనెంబర్ 316లో నివసిస్తున్న జగన్నాథం నాగయ్య శ్రీరామ్ వెంకటేశ్వర్లు చెంచయ్య జగన్నాథ నాగయ్య అను వారి పేరు 1975లో పట్టాలు ఇవ్వగా అదేగా గ్రామానికి చెందిన శాసనసభ్యులు సామాజిక వర్గ యాదవులు మోరుబోయిన గంగమ్మ నూనె బ్రహ్మయ్య అనే వారి పేర్లు చేర్చి ఆ స్థలాన్ని ఆక్రమించారని ఆ పట్టాలు రద్దుచేసి గతంలో ఇచ్చిన వారికి పట్టాలు వివాదాసు ఉందిగా వారు జెసిని కోరారు.

4. పంచాయతీలో కంద్రిక గ్రామం నందు సర్వేనెంబర్ 21 /1 నందు 3-29 య సెంట్లలో రిజిస్ట్రేషన్ భూమి ఇతరుల ఆక్రమించి ఆన్లైన్ చేయించుకున్నారని ముక్కు తిరుపతయ్య జెసి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి అజిత్ అడుగు న్యాయం చేయాలని ఎమ్మార్వో వాసుకి సూచించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, ఆర్డిఓ పాలపర్తి జాన్‌ఇర్విన్, ఎంపీడీవో తాతపూడి సుకుమార్, ఎమ్మార్వో ఎన్.వాసు, ఎంపీపీ రామణ మహాలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, డ్వామా పిడి సీనా రెడ్డి, డిఆర్‌డిఏ పిడి తేళ్ల రవికుమార్, డిఎల్‌పిఓ శోభన్ బాబు, పిఆర్ఎస్ఇ కొండయ్య, సిపిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ శ్యాంబాబు, జాయింట్ డైరెక్టర్ ఆర్టీవో పరిచపోగు రవికుమార్ తదితరులు హాజరయ్యారు.

## పెద్దవరంలో గణిత దినోత్సవ వేడుకలు



నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులచే గణిత ఎగ్జిబిషన్ నిర్వహించి, బహుమతులు అందజేశారు. విద్యార్థులు బోడ్‌మాస్ స్కిట్‌ను ఆంగ్లంలో ప్రదర్శించి, గణిత పాటలు పాడారు. పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు కె. లక్ష్మణరావు, పి. రాఘవయ్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు బదరీనారాయణ, ఉపాధ్యాయులు నెహ్రూ, రాజ్యలక్ష్మి , అనూరాధ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నగరం కళాశాల నిరంతర అభివృద్ధికి పాటుపడిన రాజేశ్వరి రామకృష్ణన్



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెల గపూడి రామకృష్ణ స్మారక కళాశాల వ్యవస్థాపకులు, శాశ్వత ప్రసిడెంట్ ప్రముఖ పారిశ్రామి కవేత్త రాజేశ్వరి రామకృష్ణన్ శుక్రవారం ఉదయం కోయంబ త్తూరులో తుదిశ్వాస విడిచారు. రాజేశ్వరికి ఎంతో ఇష్టమైన తన తండ్రి పేరుతో ఈ ప్రాంత విద్యార్థులకు విద్యనం దించాలన్న ధృఢ సంకల్పంతో నగరంలో కళాశాల స్థాపించి నిరంతరం అభివృద్ధికి పాటుపడ్డారని పలువురు అంజలి ఘటించారు. ఆమె మృతి తీరనిలోటని అంజలి ఘటిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు కళాశాల యాజ మాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

## రేపల్లె డివిజన్ పాస్టర్ల ఫెలోషిప్ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ ఎన్నిక



నగరం, మేజర్ న్యూస్ : రేపల్లె డివిజన్ పాస్టర్ల ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శు క్రవారం మండల కేంద్రమైన నగరంలో డివిజన్ స్థాయిలోగల 9 మండలాలను కలుపుతూ ఈ కార్యవ ర్గాన్ని పాస్టర్ పఠాన్ అమీర్‌పాల్ ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు. క్రైస్తవ సంఘాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదరణ లేదని, క్రైస్తవ చర్చిలు, పాస్టర్లపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారు ఏకగ్రీవంగా తీర్మానించారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎస్‌కె రహంతుల్లా, అధ్యక్షులుగా పఠాన్ అమీర్‌పాల్, ఉపాధ్యాక్షులుగా పర్వతం ఏసురాజు, కార్యదర్శిగా డి. నాగయ్య, సహాయ కార్యదర్శిగా పి. ఆనంద్, కోశాధికారిగా వేమవరం ఏసుపాదంలతోపాటు మరో 12 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని సంఘ నూతన అధ్యక్షుడు అమీర్‌పాల్ తెలిపారు.

## జడ్పిటిసి నర్రా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక



రేపల్లె, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలం ఆము దాలపల్లి పంచాయతికి చెందిన నర్రా వంశీ, నర్రా రామ కృష్ణ, నర్రా వెంకటేశ్వర్లు, యు.విజయకుమార్, పి.ఆం జనేయులు, పి. వెంకట కళ్యాణ్ పలువురు వైస్సార్సీపీ నాయకులు జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానిం చారు.

## అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలి:ఎంపీపీ బెల్లం నిర్మల



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు విద్య అర్థమైన రీతిలో విద్య బోధించాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల నాడు నేడు కార్యక్రమం ద్వారా రూపురేఖలు మార్చి కార్పొరేట్ విద్యగా అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు గత ప్రభుత్వం పాఠశాలలు ఎలా ఉన్నాయో ఈ ప్రభుత్వంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో ఏ విధంగా ఉన్నాయో మరోసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఈ జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఎనిమిదో తరగతి విద్యార్థులు కూడా ట్యాబ్లు పంపిణీ కార్యక్రమం చేయటం గొప్ప వరమని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న అన్ని పథకాలను విద్యార్థులు వాటిని వినియోగించుకోవాలన్నారు ట్యాబుల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డోలా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ వితరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: బాధితులను ఆదు కోవడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందుం టుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవ య్య అన్నారు. శుక్రవారం పట్టణం లోని 27వ వార్డులో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన రెండు మైనారిటీ కుటుంబాల వారికి శు క్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి ద్వారా వంట సామాగ్రి టార్పాలిన్ పట్టా హైజిన్ కిట్టు లను బాధితులు షేక్ జిలాని, షేక్ జానీ లకు అందచేశారు. ఈ సహాయక కిట్టు లను ఈ కష్టకాలంలో తమకు అంద జేసిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి ధన్యవా దాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్లా ఖాన్, రెడ్ క్రాస్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అడుసుమల్లి ప్రభాకర్, సయ్యద్ కరి ముల్లా, బ్లడ్ బ్యాంక్ మిషన్ టెక్నీషి య న్ కారుమూరు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదాం: ఎంపీపీ కోటేశ్వరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలాన్ని జిల్లాలో ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతామని ఎంపీపీ పటాపంజుల కోటే శ్వరమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయం నందు శుక్రవారం ఎంపీపీ కోటేశ్వరమ్మ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగ నన్న రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాల ను ప్రవేశపెట్టి పేద ప్రజల జీవితాలలో వెలుగు తెచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించుటలో ఉద్యోగుల బాధ్యత ఎంతో ఉందని తెలి పారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు సమన్వ యంతో, సమిష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని తెలి పారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రధాన సమ స్యలను పరిష్కరించుటలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని సూచించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించి గ్రామాలలో సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి ఒక్క అధికారి ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు జవాబుదారీ ఆ పని చేసి మంచి పేరు సంపాదించుకోవాలని ఎంపీపీ కోటేశ్వరమ్మ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి రత్నజ్యోతి, ఏపీవో సుభాషిని, ఏవో స్వర్ణలత, ఏపీఎం హనుమంతరావు, పి ఆర్ ఏ ఈ శ్రీహరి, సర్పంచులు బిళ్ళా ఝాన్సీ రాణి, మద్దిరాల మమత, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, అంగన్వాడి సూపర్వైజర్స్ ఎస్.కె సైదాబి, రావినూతల సత్యవతి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఉత్తర ద్వారా దర్శనం

దర్శి, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం ఎర్పాటు చేసినట్లు నిర్వాహ కులు తెలిపారు. వెంకట చల క్షేత్రంలోని శ్రీలక్ష్మి పద్మావతి సమేతశ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం ఉత్తర ద్వారం గుండా జరుగుంతుందని అన్నారు. ముక్కోటి సందర్భంగా ఉదయం 5గంటల నుండే ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేయ డం జరిగిందని, క్షేత్రం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలు, విష్ణు సహస్ర నామ పారాయణం, గోవిందా నామాలు, భక్తి గీతాలు ఆలాపన చేయడం జరుగుతుందన్నారు.

## పూట గడవని స్థితిలో విఆర్‌ఏలు



నగరం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విఆర్‌ఏలకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనం రూ.10,500లతో కుటుంబాలు గడవని దుస్థితి నెలకొందని విఆర్‌ఏ సంఘ నాయకుడు మండే ఆనంద్ అన్నారు. శుక్రవారం ఏపీ గ్రామ సేవకుల సంఘం, సీఐటీయూసీ రాష్ట్ర పిలుపు మేరకు మండల కేంద్రమైన నగరంలో విఆర్‌ఏల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ రాయబారాలు కార్యక్రమం లో భాగంగా మండల తహాశీల్దారు ఎం. ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఆనంద్ మాట్లాడుతూ డ్యూటీలతో సంబంధం లేకుండా రోజంతా విధుల్లో నిమగ్నమౌ తున్నామని, అర్హులైన విఆర్‌ఏలను విఆర్‌ఓలుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. రాయబారాలు కార్యక్రమంలో సంఘ నాయకులు పీటర్‌పాల్, సురేష్, లావణ్య, కరీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీలో చేరిన కోటేశ్వరరావు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక గ్రామానికి చెందిన కాపు నేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏనుగుల కోటేశ్వరరావు శుక్రవారం హైదరాబాదులో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ అనగాని సత్యప్రసాద్ అత్యంత మెజార్టీతో గెలుపు కోసం నా వంతు కృషి చేస్తాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి కుమారస్వామి, తాత ఏడుకొండలు, పి శ్రీనివాస్ రెడ్డి, అక్కల రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మన్నం త్రిమూర్తులు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాల్లో భాగంగా కాకాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పరీక్షలు నిర్వహించారు. సైన్స్ కు సంబంధించి విద్యార్థినీ విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు పాఠశాల మరియు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని గత నెల నవంబర్ 10వ తేదీన పాఠశాల స్థాయిలో టెస్టుల నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఇక్కడ విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. 8,9,10 తరగతులు చదువుతున్న 11 పాఠశాలలకు చెందిన 14 టీములు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు బివి రత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య మాట్లాడుతూ సైన్స్ పరంగా విద్యార్థులను అవేర్నెస్ చేయుటకు జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని, మనిషి మనిషిగా జీవించటానికి జనవిజ్ఞాన వేదిక లక్ష్యాలు విద్యార్థులకే కాదు ప్రజలకు కూడా ఎంతో అవసరమని అన్నారు. చక్రాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ శ్రీనివాస రావు మాట్లాడుతూ మూఢనమ్మకాలను పోగొట్టుటలో మరియు సైన్స్ పరంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో జన విజ్ఞాన వేదిక లాంటి స్వచ్ఛంద సంస్థలే ముందున్నాయని ఎక్కువగా జంతుబలి లాంటి మూఢనమ్మకాలను కొందరు ప్రచారం చేస్తున్నారని అలాంటి ప్రచారాలను విద్యార్థిని విద్యార్థులు నమ్మకూడదని అన్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ టాలెంట్ టెస్టులో తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్ వి పార్థసారథి, ఏ ఎస్ ఎస్ సూర్య, ఎస్ కె ఆశిక్ విజేతలుగా నిలిచారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజులు వరుసుగా కె ఆసిఫ్ నిహాల్, ఎం లిఖిత్ రామ్, ఎస్.కె సైపుల్ల విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె శ్రీనివాసరావు, లక్కరాజు శ్రీనివాసరావు, వీరాంజనేయులు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో




భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించడం జరిగింది. తరువాత గణిత దినోత్సవ ప్రాముఖ్యతను పిల్లలకు వివరించడం జరిగింది. గణిత దినోత్సవ సందర్భంగా పిల్లలు గణిత నమూనాలను తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరెడ్డి, వై.వెంకటలక్ష్మి, కే.మమత, జాకీర, హేమలత, మాబున్ని, అంజలి, రేఖ, మంజు, శిరీష, అంజలి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్ల చెరువు దొండపాడు గ్రామాలకు చెందిన అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప భక్తులు శుక్రవారం ఇరుముడి కట్టుకొని శబరి మలైకు బయలుదేరారు. నియమ నిష్ఠలతో 41 రోజులు దీక్ష చేసి శబరిమలైకు బయలుదేరుతున్న సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేసి ఇరుముడి కట్టుకొని శబరిమలైకి వెళ్లారు. గ్రామంలోని ప్రజలు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటకం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రముఖ భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పేరు తెలియని విద్యార్థులు ఎవరూ ఉండరని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలలో ఆయన గురించి విద్యార్థులకు పాఠాలు చెబుతారని, సొంతగా చదువుకొని ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగారని అన్నారు. అది తక్కువ వయసులో చనిపోయినప్పటికీ గణిత శాస్త్రం పై గణిత పరిశోధనలపై తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన పుట్టినరోజైన డిసెంబర్ 22వ తేదీని గణిత దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పేరు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాదర్ వలి స్వామి మహోత్సవంలో సునీల్ ఖన్నా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సునీల్ ఖన్నా శుక్రవారం గిద్దలూరు చేరుకుని ఊరుసు మహోత్సవం సందర్భంగా ఖాదర్ వలి స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కమిటీ సభ్యులు శాలువ కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం కొంగల వీడు రోడ్డులోని ఈద్గాను పరిశీలించారు. ముస్లిం సోదరులు 70 శాంతం పూర్తి అయిన ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించాలని కోరాడంతో పరిశీలించి ప్లాన్, ఎస్టిమేషన్,వేసుకుని మీరు కలెక్టరకు పంపాలని తెలిపారు. గతంలో కూడా జిల్లా సర్వేయర్లు వచ్చి ఎటైంషన్ వేసుకుని పోయారని కానీ ఇంతవరకు స్పందన లేదని మైనారిటీ నాయకులు అధికారికి తెలిపారు. అలాగే ఖాదర్ వలి స్వామి దర్గా పక్కన గల ముస్లిం స్మశానాన్ని పరిశీలించి ప్రహరీ గోడ నిర్మించేందుకు కృషిచేస్తానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా అధ్యక్షులు కౌన్సిలర్ పి.ఖాదర్ ఖాన్, మైనారిటీ నాయకులు గుడిసె మహబూబ్ బాషా, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రైల్వే డంపింగ్ పనులు దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో రైల్వే డంబ్లింగ్ పనుల కారణంగా పాములపల్లె రైల్వే గేటును తాత్కాలికంగా గత రాత్రి మూసివేసిన సందర్భంగా రాకపోకలన్నీ రాచర్ల గేటు గుండా సాగుతుండంతో ట్రాఫిక్ సమస్య రద్దీ విపరీతంగా పెరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని గిద్దలూరు రైల్వే రక్షక దళ సిబ్బంది, సివిల్ పోలీసులు సంయుక్తంగా కలిసి ప్రజలకు ట్రాఫిక్ వలన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సమస్యను నియంత్రణ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎస్సై ఇమ్మానియేల్, రక్షక దళ హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 11వ రోజు కొనసాగిన

## అంగన్వాడీల నిరవధిక సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజు కొనసాగింది. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు డి.స్వర్ణ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీల తప్పుడు ప్రచారం చేయడం అసత్యాలు మానుకొని అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి చెప్పిన అన్ని విషయాలు వాస్తవం కాదని సెంట్రల్ నిర్వహణకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఇచ్చిందని వర్కర్లకు వేతనాలు పెంచే విషయంలో దాటివేసే ధరణి మాట్లాడిందని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ నెల పర్స్ యూనియన్‌గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న అంశాలు ఏజైతే ఉన్నాయో వాటిని పరిష్కరించాలని అప్పటిదాకా సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, వరలక్ష్మి, రత్నమ్మ, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, దేవమ్మ, సోమలి బాయ్, సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య, బి.నరసింహులు, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా గిద్దలూరు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి డి.జీవన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వీరి సమ్మెకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు.

### టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ జన్మదినమైన డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని ఈ కార్యక్రమ నిర్వాహకులు గణిత



అధ్యాపకులు కారాని శ్రీనివాసులు తెలియజేశారు. రామానుజన్ గణిత శాస్త్రంలో నంబర్ థియరీ, స్ట్రింగ్ థియరీ లను అభివృద్ధి పరచాలని, వాటి ఆధారంగానే నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పురోగమన ఆధారపడిందని శ్రీనివాసులు తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్ర పద్ధతులను అవగాహన చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు గణిత శాస్త్రంలో నూతన ధోరణులు అను అంశం మీద సెమినార్లో పాల్గొన్నారు. అభిషేక్, అశ్విని, నివాస్, దినేష్ తదితర విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను తెలియజేశారు. కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. పి. రాజగోపాల్, డా.జోనా ఫిలిప్, డా.ఎన్ వి శ్రీహరి ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని కోటారెడ్డినగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూలులో శుక్ర వారం ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 125 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు జాతీయ గణిత దినోత్సవం ప్రాముఖ్యత, శ్రీనివాసరామానుజన్ అందించిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరము జరిగిన కార్యక్రమములో ఉత్తమ గణిత ప్రాజెక్టులను ప్రదర్శించిన వారికి ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులను ఆర్ఐ అనిల్ కుమార్, కో - ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ముఖ్య అతిధి గా విచ్చేసిన కందుకూరు శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ సీనియర్ గణిత లెక్చరర్ రామకృష్ణ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమములో ఆర్ఐ అనిల్ కుమార్,



కో - ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ బి.సురేష్, డీన్ జి .బ్రహ్మయ్య, ఏఓ సురేష్ నాయుడు, పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు మరియు మిగిలిన అన్ని సబ్జెక్టుల టీచర్లు పాల్గొన్నారు

## ఉచిత శిక్షణను సద్వినియోగించుకోండి

చీరాల, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృదిధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి ఇ తమ్మాజి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక వైఏ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించే మూడు నెలల ఉచిత శిక్షణకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, టైలరింగ్, హెల్పర్ ఎలక్ట్రీషియన్ కోర్సుకు పదో తరగతి ఆపై చదివిని నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులని ప్రకటనలో వివరించారు. ఆసక్తి కల్గిన వారు ఇతర వివరాలకు హారిక 7981443777 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## డీలర్ మృతికి ఉగ్ర సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల ప్రాదేశిక యంపిటిసి సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి తమ్ముడు రమణా రెడ్డి నిన్న రాత్రి ఆకస్మికంగా మరణించటం జరిగింది. రమణారెడ్డి మరణవార్త తెలియడంతో మండలంలోని జిల్లెల్ల పాడుకు వచ్చి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి రమణారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు కొండూ భాస్కర్ రెడ్డి, కీసరి రమణా రెడ్డి, సుబ్రహ్మణ్యం, యడవల్లి వెంకట రెడ్డి, కొండూ శ్రీనివాసులు రెడ్డి వెన్న వెంకటేశ్వర్లు రెడ్డి, పందువ మాజీ సర్పంచ్ కటుకూరి మాదారు, తీట్ల నారాయణ స్థానిక టీడీపీనాయకులు, యర్రగుంట్ల బ్రహ్మయ్య, విష్ణు, నాయకులు పాల్గొన్నారు.



## గణిత దినోత్సవ సందర్భంగా బహుమతుల ప్రదానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పనిచేయుచున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రైజ్ మనీని ప్రదానం చేశారు. రాచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనుమలవీడు నందు జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో క్విజ్, ప్రతిభా పరీక్షలను పాఠశాల గణితోపాధ్యాయులు శివకుమార్, శేఖర్ లు నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షల్లో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)గిద్దలూరు, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణంశెట్టిపల్లి, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,యడవల్లి విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజు అధ్యక్షతన సభ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా రాచర్ల మండల ఎంఈఓ కోటేశ్వరరావు, అనుమల వీడు సర్పంచ్ పల్నాటి లతీఫ్, ఆర్థిక సహాయం అందించిన గంజి వీరయ్య, డాక్టర్ మొర్రి పిచ్చయ్య, కళ్యాణ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని విజేతలను అభినందించారు.



## నెలాఖరుకు ఈపంట నమోదు పూర్తి చేయాలి

పొదిలి,మేజర్‌న్యూస్ : డిసెంబర్ నెలాఖరుకు రబీ సీజన్‌కు సంబందించి ఈక్రాఫ్ నమోదు చేయాలని జిల్లా ఏఓ శ్రీనివాసరావు చెప్పారు. కంబాలపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలో సాగు చేసిన వరిని ఆయన పరిశీలించారు. రైతులకు తగు సూచనలు చేశారు. ఈపంట నమోదుకు సంబందించి పలు వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఏఓ జైనులాబ్దిన్ మాట్లాడుతూ మండలంలో ప్రదానంగా పొగాకు, బొబ్బర్లు, మిర్చి, వరి సాగు చేయటం జరిగిందన్నారు. ఆయా దశలో ఆశించే చీడపీడలు నివారణ చర్యల గురించి ఆయన పొలంబడి కార్యక్రమంలో బాగంగా రైతులకు అవగాహన కల్పించారు.



## వంద మందికి కంటి అద్దాల పంపిణీ

పొదిలి,మేజర్‌న్యూస్ : కంటి అద్దాల పంపిణీనీ వైసీపీ నగర పంచాయతీ అధ్యక్షురాలు నూర్జహాన్ శుక్రవారం ప్రారంభించారు. అద్దాలను ఆశ వర్కర్ రసూల్‌బీ చేతికి అందించారు. అద్దాలను ఇంటి ఇంటికి తిరిగి, ఆమె పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా గతంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు నూర్జహాన్ చెప్పారు.



## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజుస్ ట్యాబులు శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు.డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠ్యాంశాలను మెదడులో నిక్షిప్తం చేసుకున్నప్పుడు మాత్రమే పరీక్షల్లో మెరుగుగా రాణిస్తారని తెలిపారు. ఎంపీడీఓ యల్.చెంచమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాల పథకాలు విద్యార్థులకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.మండల విద్యాశాఖాధికారి ఎం.వి.వి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం 900 కోట్ల రూపాయలతో 8వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ట్యాబులను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.గత ఏడాది మండలంలో 640 పంపిణీ జరిగిందని, మండలంలోని ఉన్నత పాఠశాలలకు మొదటి విడతగా 250 ట్యాబులను అందజేశామని తెలిపారు. ఎంఈఓ-2 పి.వి రమణయ్య



మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ట్యాబులు పాఠ్యాంశాలు మాత్రమే చూడాలని వాటి ద్వారా విద్య నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీ కొన్న వ్యాన్ ...యువకుడు దుర్మరణం

### – మరొకరికి గాయాలు...

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః బైక్‌ను వ్యాన్ ఢీకొన్న సంఘటనలో నిప్పట్లపాడు గ్రామానికి చెందిన నల్లూరి గోపి(30) సంఘటనా స్థలంలోనే దుర్మరణం





చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన చీమకుర్తి మండలంలోని టపాచెట్టు సమీపంలో శుక్రవారం మద్యాహ్నం జరిగింది. ఎస్.ఐ.జి.రామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు చీమకుర్తి నుండి ఒంగోలుకు ఇరువురు బైక్‌పై వెళుతుండగా, చీమకుర్తి వైపు వస్తున్న వ్యాన్



మృతుడు ఫైల్‌ఫోటో



టపాచెట్టు వద్దకు వచ్చే సరికి బైక్‌ను ఢీ కొనటంతో నల్లూరి గోపి(30) సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందగా. మరొకరికి గాయాలయ్యాయి.. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.తెలిపారు.

## బిఆర్ ఆక్స్‌ఫర్డ్ డైరెక్టర్ నరేంద్రబాబును ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు

కందుకూరు, మేజర్‌న్యూస్: గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా శు



క్రవారం స్థానిక కందుకూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్



బి నరేంద్ర బాబు ,సీనియర్ గణిత బోధకులు మహల్య రావు, పాల్గొన్నారు. ఈ సంరద్భంగా పాఠశాల ఉపాధ్యాయులు నరేంద్ర బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ వెంకటేశ్వర్లు, అంజయ్య,కృష్ణారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, మురళి,బాలయ్య, తదితర పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

పొదిలి,మేజర్‌న్యూస్ : డిపిటిఓ కార్మిక వ్యతిరేక. కక్షసాధింపు చర్యలలో బాగంగా రీజినల్ కమిటీ పిలుపు మేరకు రెండో రోజు పొదిలి డిపో ఏ.దివాకర్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా రీజనల్ కార్యదర్శి పిడుగు వెంకటేశ్వరరెడ్డి, మరియు ఉపాధ్యక్షులు వాకాడు సుబ్బారావు మాట్లాడుతూ పలు మార్లు డిపిటిఓ దృష్టికి కార్మికుల సమస్యల గురించి తీసుకవెళ్ళినప్పటికీ, పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పరిష్కారం కాకుంటే దశల వారిగా ఉద్యమాన్ని పెంచుతామన్నారు. కార్యక్రమంలో పి.ఓబులేసు, ఎం.డి.ఏ. బాజీ. ఎస్‌కె బాష,డిపోలోని ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూర్జహాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పొదిలి,మేజర్‌న్యూస్ : వైసీపీ పట్టణ అధ్యక్షురాలు షేక్.నూర్జహాన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని నాలుగవ సచివాలయంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈశిభిరాన్ని నూర్జహాన్ ప్రారంభించారు. ఒంగోలు కిమ్స్ వైద్యశాల వారు పాల్గొని 200 మందికి ఉచితంగా పలు రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



## గణితం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంచుకుంటే ఉత్తమ భవిషత్తు ఉంటుందని జిల్లా అప్కాస్ట్ కో-ఆర్డినేటర్ పవని భానుచంధ్రమూర్తి అన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణిత మేళా నిర్వహించి రంగోలి, వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్ రాజు మాట్లాడుతూ శ్రీనివాస రామా నుజన్ గణిత శాస్త్ర పితామహుడు అని గుర్తు చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించాంరు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెలుగొండారెడ్డి, మంత్రి కృష్ణమోహన్, గాంధీ, చంద్రశేఖర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వైభవంగా మహాలక్ష్మమ్మ గుడి వార్షికోత్సవం

చీరాల, మేజర్ న్యూస్: స్థానిక ముత్యాలపేటలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం మరియు జనసేన పార్టీల నియోజకవర్గ యువనేత మద్దులూరి అమర్నాధ్ ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు 42వ వార్షికోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిధులకు బహుమతులు ప్రధానం చేసి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌతారపు జనార్ధనరావు, అడ్డగడ రామయ్య, జ్యోతిర్మైరావు, పావులూరి రవీంధ్ర, జనసేన నాయకులు రావూరి బాలాజి, కమిటీ నిర్వాహకులు కందుల విజయ్‌కుమార్, వెలగం శ్రీనివాసరావు, పులిమి సత్యనారాయణ, లాయర్ గౌరవ రమేష్, చేబ్రోలు కృష్ణ, చేబ్రోలు నారాయణమూర్తి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



### ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన

# యువజన విభాగం జిల్లా సెక్రటరీ మహబుబ్‌బాషా

కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నెల్లూరు జిల్లా యువజన విభాగం జిల్లా సెక్రటరీగా ఎంపికైన షేక్ మహబుబ్‌బాషా ఎమ్మెల్యే మానుగుంట మహిధరరెడ్డిని కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా ముస్లిం పెద్దలతో కలిసి మహబుబ్ బాషా కలిశారు. తనపై నమ్మకంతో యువజన విభాగం జిల్లా సెక్రటరీగా నియమించినందులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పదవి బాధ్యతగా భావించి పనిచేస్తే వ్యక్తిత్వమును ఇనుమడింప చేస్తుంది





అని కమ్యూనిటీ కొరకు అవసరం అయిన సేవ చేయాలని చెప్పారు. ఈసందర్భంగా పూలబోకే ఇచ్చి దుశాలువను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ మసీర్,జహంగీర్ మలాంగ్, షేక్ ముజీబ్, షేక్ రసూల్, షేక్ మహబూబ్ బాషా, షేక్ జిలానీ, షేక్ షాహుల్, షేక్ జాహిద్, షేక్ అల్తాఫ్ , షేక్ రబ్బానీ, షేక్ మహమూద్, షేక్ ఆరీఫ్, షేక్ ఖాజా లతో పాటు జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, మహిధర్ రెడ్డి అభిమానులు తదితరులు హాజరయ్యారు.

# శ్రీగాయత్రీ విద్యా పరిషత్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని శ్రీ గాయ త్రీ విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణ రావు, డైరెక్టర్ భరద్వాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.గీతా శ్రీనివాసరావు జి1,జి2 క్యాంపస్ డీన్స్ షేక్ నాయబ్ రసూల్, పాతూరి




వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణ రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావుల్లో ఒకరు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్య శాస్త్రము, అనంత శ్రేణులు,అభిరామ భిన్నాలు లాంటి గణిత విభాగంలో



విశేషమైన కృషి చేశాడు అప్పట్లో ఇక పరిష్కారం అనుకున్న సమస్యలు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నాడు. నేటి విద్యార్థులు గణితాన్ని ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను చేరాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో రఘు, రామకృష్ణారావు, మూర్తి, , దిలీప్ ,బాలాజీ , కోటయ్య , శ్రీనివాస రావు , అధ్యాపక మరియు అధ్యాపకతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడ్లూరు యువతకు క్రికెట్ కిట్ అందజేసిన ఉన్నం నళినీదేవి

గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలంలోని పూరేటిపల్లి ఎస్సీ కాలనీ యువతకు బీజేపీ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బీజేపీ స్టేట్ మీడియా పానెలిస్ట్ ఉన్నం నళిని దేవి రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ నుంచి క్రికెట్ కిట్ ను అందించడం జరిగింది . ఈ సందర్భం గా నళిని దేవి మాట్లాడుతూ మెరుగైన సమాజానికి మానసికం గా శారీరకంగా బలమైన యువత చాల అవసరం అని ఆటలు,వ్యాయామం దీనికి సోపానం కావున ఈ కిట్ ను సద్వినియోగ





పరుచు కోవలసినదిగా కోరారు .ఈ సందర్భంగా ఆమె స్థానిక యువత సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో వెంకమ్మపేట సర్పంచ్ కృష్ణ , గుడ్లూరు బీజేపీ మండలాధ్యక్షులు సుధాకర్ , ఆంజనేయులు , పొడపాటి నరసింహ పూరేటిపాలెం వైస్సార్సీపీ నాయకులూ పాల్గొన్నారు .

# బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలో స్థానిక పామూరు రోడ్ లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూలు నందు శుక్రవారం





జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనం గురించి విద్యార్థులకు చక్కగా వివరించి వారికి తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. విద్యా సంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ వేగం, ఖచ్చితత్వం గణితానికి రెండు కళ్ళు లాంటివి అని గణిత శాస్త్రము యొక్క గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్ రామారావు , ప్రిన్సిపాల్స్ మల్లికార్జున,నజీర్,తదితర పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ అశోక్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్ :తహశీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వైకాపా జిల్లా



కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబాషాలు కలిసి శాలువా కప్పి , పూల మాల వేసి, స్వీట్లు అందించి పుట్టినరోజు శుభ్కాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్లు,ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# శాంతి–ప్రేమ–సహనంతో ఉండాలి

చీరాల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ శాంతి–ప్రేమ–సహనంతో జీవించాలని సంఘ కాపరి అయిన పీటర్ రమేష్ సూచించారు. నియోజకవర్గ ఫాస్టర్స్ మరియు సువార్త కుల ఐక్య క్రిస్మస్ వేడుకను శుక్రవారం స్థానిక ఆంధ్రరత్ననగర్ పేరాల హైస్కూల్ వెనుక సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీటర్ రమేష్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, అప్పుడే సమాజంలో ప్రేమతత్వం ఏర్పడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావు, బోయిన మోషే, పేర్లి బుచ్చిరాజు తదితర దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.



# గీతాంజలి పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ సంబరాలు

మద్దిపూడి, మేజర్‌న్యూస్: స్థానిక గీతాంజలి పాఠశాలలో గణిత దినోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ముందుగా గణిత శాస్త్ర పితామహులు శ్రీనివాస రామానుజన్, పాఠశాల వ్యయస్థాపకులు రమేష్




బాబు చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శివబసవరాజు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గణితంలో మంచి పట్టు సాధించాలన్నారు. గణితం వలన కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా



విద్యార్థులచే నిర్వహించిన గణిత ప్రాజెక్టులు పరిశీలించి విద్యార్థులను ఆయన అభినందించారు.అనంతరం పాఠశాల వారు నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి, డైరెక్టర్ ప్రజ్వల,పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, జాతులు పోల్గొన్నారు..

# సెమీ క్రిస్మస్ వేడుకలో కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకకు శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకకు కరణం బలరాం ముఖ్య అతిథిగా హాజరుకాగా వైసీపీ నాయకులు ఘనమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం చేతుల మీదుగా నూతన వస్త్రా లను మహిళలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్‌బాబు, కోంద్రు బాబ్జి తదితర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు : మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలందరికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలను తెలియజేశారు. ఏడాదిలో వచ్చు 24 ఏకాదశులఅన్నిటిలో ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది, వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహా విష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారు. విష్ణు భగవానుని పూజించిన వారికి మోక్ష ప్రాప్తి కలుగునని పురాణాలు తెలియజేస్తున్నాయి. జిల్లా ప్రజలుముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ జిల్లా ప్రజలకు ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## 24వ డివిజన్లో దిగ్విజయంగా కొనసాగిన జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్యయాత్ర 68వరోజు ఒంగోలులోని 24వ డివిజన్‌లో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ 24వ డివిజన్ లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించడం జరిగిందని, ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేవకపోవడం, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, అకారణంగా పెన్షన్లు తొలగించడం వంటివి,ఉపాధి దొరకటం లేదని మా దృష్టికి వచ్చాయని తెలిపారు,వీటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని పోయి వారికి న్యాయం జరిగేలాగా చూస్తామని జనసేన నాయకులు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి నవీన్ పవర్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, పోకల హనుమంతురావు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, వీర మహిళ మాదాసు సాయి నాయడు, జనసేన నాయకులు గలగల పవన్, రాఘవ చంగళశెట్టి, ఉంగరాల వాసు, సాయి పాల్గొన్నారు.





ఒంగోలు నగరంలోని మంగమ్మ కాలేజీ మైదానంలో కీ.శే దామచర్ల ఆంజనేయులు, సక్కుబాయమ్మల మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్.

- ఒంగోలు, మేజర్‌న్యూస్

# జిల్లాలో రూ.230కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ పనులు పూర్తి

### సోషల్ ఆడిట్ సంతృప్తి ప్రాజెక్ట్ డైరెక్టర్ శీనారెడ్డి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 230 కోట్ల రూపాయలతో పనులు చేయించడం జరిగిందని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శీనా రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పి.సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడి శీనా రెడ్డి మాట్లాడుతూ 2022బి2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15 గ్రామ పంచాయతీలలో 982 పనులకు గాను నాలుగు కోట్ల 73 లక్షల 94000 ఖర్చుపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక వసతి కల్పించాలని కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇకనుండి ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శుల ఆధీనంలో ఉండి పనిచేయాలన్నారు. జాబ్ కార్డులు అప్డేట్ చేయడం లేదని, కొన్నిచోట్ల 30శాతం పనులకు ,కొలతలకు తేడా ఉందని గుర్తించినట్లు తెలిపారు. మస్టర్లో సంతకాలు లేకుండా పేమెంట్లు చేయడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలు కంప్లిషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదని తెలిసింది.

ఈ కార్యక్రమంలో ఏపీ డి వెంకటస్వామి ఎస్ఆర్‌పి సుబ్బారావు, అండర్సన్, మండల ఏపీఓ రత్న జోష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయం

### చిన్నవరిమడుగులో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన వేమూరి రామయ్య



పీసిపల్లి, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం మండలంలోని చిన్న వరిమడుగు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేమూరి రామయ్య మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి పెట్టాలంటే కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్రం అభివృద్ధిలో ప్రయాణించాలి అంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరొకసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీసీ సెల్ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు కోమటిగుంట్ల వీరయ్య, మాచర్ల, మూలె వెంకటేశ్వర రెడ్డి, కోటయ్య, కనపర్తి మాల కొండయ్య, వేమూరి నరసింహ, వేమూరి మాధవరావు, దాసరి రత్తయ్య, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్ స్పందించాలి

### 11వ రోజు సమ్మెలో అంగన్‌వాడీలు రాస్తారోకో






ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగనవాడి న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 11వ రోజు సమ్మెలో భాగంగా ఒంగోలు డిపో సాగర్ సెంటర్ వద్ద రాస్తారో కార్యక్రమం నిరసన కార్యక్రమం చేపట్టారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయం, కొత్త కూరగాయలు మార్కెట్ దగ్గర నుండి ర్యాలీగా అంగన్వాడి వర్కర్స్ ర్యాలీగా బయలుదేరి ఒంగోలు డిపో సాగర్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా నాయకులు కే.ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సంఖ్యలో అంగన్వాడి కార్మికులు గత 11 రోజుల నుండి నిర్వాదికి సమ్మె చేస్తుంటే అంగన్వాడి వర్కర్స్ సమస్యలు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో వైయస్సార్ పార్టీ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో వైఫల్యం చెందేనని అన్నారు. దీనికి అనుగుణంగానే రిటర్న్ గిఫ్ట్ అంగన్వాడి వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇస్తారని అన్నారు. ఇప్పటికైనా అంగనవాడి న్యాయమని డిమాండ్ పరిష్కారానికి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ, హేమీమా, సిహెచ్ జ్యోతి, కే శ్రీదేవి ,శేషమ్మ, పద్మ, సంధ్యారాణి, కె జయ శ్రీ, నిర్మల, షేక్ మౌలాలివి, తదితరులు పాల్గొన్నారు.

**మద్దిపాడులో...**

అంగన్వాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఉష చరణ్ వ్యాఖ్యలకు నిరసనగా మద్దిపాడు మండలంలో మానవహారం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు అంగన్వాడి మద్దిపాడు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సమ్మెలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, నాయకులు బంక సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్వాడీలు, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల విశ్వ గాయత్రి పరివార్ - హరిద్వార్ కలశ యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అఖిల విశ్వ గాయత్రి పరివార్, శాంతికుంజ్, హరిద్వార్ వారిచే 2024 ఫిబ్రవరి మాసము తేదీ 21 నుండి 25 వరకు ముంబైలో జరుపతల పెట్టిన అశ్వమేధ యజ్ఞంలో భాగంగా ప్రజలను జాగృతం చెయ్యడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యటిస్తూ 'కలశ యాత్ర' ఒంగోలు చేరింది. నగరంలోని గుంటూరు రోడ్‌లోని శ్రీ రాందేవ్ బాబా మందిరములో రాజస్థాన్ వారిచే దీప యజ్ఞము కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల విశ్వ గాయత్రి పరివార్ సీనియర్ కార్యకర్త శ్రీ సవాయి సింగ్ రాజపురోహిత్, చీరాల, శ్రీ జోగ్ సింగ్ రాజపురోహిత్ విజయవాడ, శ్రీ రామ్ దేవ్ బాబా మందిర కమిటీ, ఒంగోలు అధ్యక్షులు శ్రీ మోహన్ లాల్ జీచే ఈ కార్యక్రమము నిర్వహించారు. హరిద్వార్ నుండి విచ్చేసిన శివాజీరావు, శ్రీ సందీప్‌లు అఖిల విశ్వ గాయిత్రి పరివార్ వ్యవస్థాపకులు పండిత శ్రీ రామ శర్మ ఆచార్య ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఒంగోలు పట్టణంలో శ్రీ రాందేవ్ బాబా మందిరంలో అఖిల విశ్వ గాయత్రి పరివార్, శాంతికుంజ్, హరిద్వార్ వారిచే 'దీప యజ్ఞము' జరపడం ఇదే ప్రధమం. భారత దేశంలోనే కాదు విశ్వములో ఉన్న ప్రతి ప్రాణి సుఖసంతోషాలతో జీవించాలని గురువు పండిత శ్రీరామ శర్మ ఆచార్య ఆశయం ముంబైలో జరగనున్న 'అశ్వమేధ యజ్ఞం'లో భాగమే ఈ దీపయజ్ఞం. ఈ కార్యక్రమాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివార్, శాంతికుంజ్, హరిద్వార్ ఉభయ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రం కో ఆర్డినేటర్ బిఎస్‌జీపి, రిటైర్డ్ తహశీల్దార్ మూడమంచు వెంకటేశ్వర్లు, శ్రీ హనుమంతరావు, ఒంగోలు వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇంటి పన్నులు వసూలు చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని డివిజనల్ పంచాయితీ అధికారి జి.శోభన్ బాబు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యములో శుక్రవారం డివిజనల్ స్థాయి పంచాయతీ కార్య దర్శులతో ఇంచార్జ్ డివిజనల్ పంచాయతీ అధికారి జి.శోభన్ బాబు సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచా



యితీల అభివృద్ధికి 15 వ ఆర్థిక సంఘ నిధుల వినియోగించాలన్నారు. విశ్వకర్మ యోజన పథకం, స్వామిత్వ, డిజిటల్ లావాదేవీలు, జెమ్ ప్రైమరీ రిజిస్ట్రేషన్,జగనన్న స్వచ్ఛ సంకల్పం, వీధి దీపములు మరియు నీటి సరఫరా స్కీమ్, విద్యుత్ మీటర్ల రీడింగులను యాప్ నందు పొందు పరచుట తదితర అంశములపై సమీక్ష చేశారు. యంపిపి దంతులూరి ప్రకాశం పంచాయతీల నిర్వహణకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి విస్తరణాధికారి ఓ. అన్నమ్మ,పామూరు, పి.సి.పల్లి, హెచ్.యం.పాడు, వెలిగండ్ల మండలాల విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### - జడ్పీటీసి కస్తూరిరెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతున్నారని జడ్పీటీసి మడతల కస్తూరిరెడ్డి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులకు ప్రభత్వం సరఫరా చేసిన ట్యాబు లను జడ్పీటీసి కస్తూరిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పిల్లలు ప్రపంచంలోనే దిబెస్ట్ గా ఉండాలన్నదే జగనన్న



లక్ష్యమని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం అమ్మఒడి, విద్యాకానుక, వసతి దీవెన వంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి, పి.సత్యగోపాల్, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరిరెడ్డి, రైతు నాయకులు పి.సిద్ధారెడ్డి, ఎస్.మహేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గేదెల యూనిట్లు డీఆర్డీఏ పిడి పరిశీలన

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామం లో స్త్రీనిధి ద్వారా పొదుపు సంఘాల మహిళలు కొనుగోలు చేసిన గేదెలను డీఆర్డీఏ పిడి టి.రవికుమార్ శుక్రవారం పరిశీలించారు. గేదెలు ఎక్కడ కొనుగోలు చేశారని లబ్ధిదారులు



పోలా రాణి, పోలా బుజ్జిలను అడుగగా తణుకు నుండి రెండు గేదెలను తీసుకువచ్చినట్లు తెలిపారు. గేదెల పెంపకంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపియం టి.జీవరత్నం, సీసీలు సుబ్రహ్మణ్యం, జిలానీ బాషా ఉన్నారు.

## వాస్తవ రికార్డులు పరిశీలించి న్యాయం చేయండి

వెలిగండ్ల (పామూరు), మేజర్‌న్యూస్ : రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి తమకు వారసత్వంగా సంక్రమించిన భూమిని మరొకరికి ఆన్లైన్ చేసిన ఉదాంతం పై వాస్తవ రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలని వెలిగండ్ల మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన సాని కొమ్ము రమణారెడ్డి స్పందనలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగండ్ల మండలంలోని కంకణంపాడు రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 92/2లో 4. 60 సెంట్లు భూమి తమకు వారసత్వంగా సంక్రమించిందని ఆ భూమిని తాను అనుభవిస్తుండగా గ్రామానికి చెందిన మాదాల మాలకొండయ్య పేరిట నాటి విఆర్ఓ, ఆర్ఐ, తాహసిల్దార్ కుమ్మక్కై ఆ వ్యక్తి పేరున ఆ భూమినిఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. ఈ అక్రమ విషయం తెలుసుకొని వాస్తవాలను విచారించమని ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ ఫిర్యాదులపై విచారణ జరుపమని మండల తాహసిల్దారు కు పంపగా ఆ ఫిర్యాదులపై వాస్తవాలను విచారించకుండా జిల్లా అధికారులతో పాటు ఉన్నతాధికారులకు తమ ఫిర్యాదులపై తప్పుడు నివేదికలు ఇచ్చి తమ ఆధీనంలో ఉన్న వాస్తవ భూమి పరాయి వాళ్లకు దారాదత్తం చేశారని తమరు విచారణ జరిపి వాస్తవ రికార్డును పరిశీలించి విచారించి రికార్డులను తారుమారు చేసిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఇచ్చిన హామీలు పరిష్కరించకపోతే 27 నుంచి నిరవధిక సమ్మె

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు నాలుగేళ్లుగా నిరీక్షిస్తు సహనాన్ని కోల్పోతున్నారని ఇటీవల క్యాబినెట్ మంత్రితో చర్చించినప్పుడు సానుకూలంగా స్పందించారని ఆ హామీలను పరిష్కరించకపోతే 27వ తేదీ నుంచి ఎప్పుడైనా సమ్మెబాట పట్టడం అనివార్యం అవుతుందని రాష్ట్ర ఎఐటియుసి ఏపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరిమామిళ్ల సుబ్బారాయుడు హెచ్చరించారు. శుక్రవారం కనిగిరి దర్శి చెంచయ్య భవనంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అధ్యక్షతన కనిగిరి మున్సిపల్ వర్కర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని నాలుగేళ్ల కిందట సీఎం జగన్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులు, డ్రైవర్లకు 11వ పిఆర్సి ప్రకారం రూ.20 వేల కనీస వేతనం కరువు భత్యం ఇవ్వాలన్నారు. విధులు నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి డ్రైనేజ్



కుటుంబాలకు 30 లక్షల పరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు నేటికీ అమలు కాలేదని గుర్తు చేశారు. సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ మాట్లాడుతూ కరోనా సమయంలో మరణించిన కార్మికులకు రూ 50 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.కోటయ్య, సిహెచ్ అశోక్, నాసర్, కిరణ్, మస్తాన్, బాలిరెడ్డి, ఖాసీంవలి, కిరణ్, తాజుద్దీన్, మధు, ఐజక్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయనపల్లి ఈస్ట్ పరిషత్తు పాఠశాలలో శ్రీనివాస రామానుజం జయంతి గణిత శాస్త్ర దినోత్సవము శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు



బట్ట మోహన్ రావు సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యలో ప్రధానం గణితం. కాబట్టి లెక్కలపై శ్రద్ధ వహిస్తూ, నేర్చుకోవాలని కోరారు. అదేవిధంగా క్లబ్ సీనియర్ సభ్యులు, వేటపాలెం పట్టబద్ధుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ గణితంలో రామానుజాచార్యులు గొప్ప అవగాహన కల్పించి ప్రపంచంలో అతి గొప్ప పేరు పొందారు. రోటరీ క్లబ్ కార్యదర్శి వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్ట శివప్రసాద్, ఉపాధ్యాయులు మస్తాన్ వలి, కృష్ణ కుమారి, కల్పన, ఉక్కు మనిషి కమిటీ అధ్యక్షులు దుగ్గి రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. తదుపరి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది.

## సామూహిక మహిళల ఆంజనేయ స్వామి మాన్య సూక్త పారాయణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరిపేటలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు, ధనుర్మాస మహోత్సవములు అతి వైభవంగా స్వామి జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ఆంజనేయ స్వామి వారికి 'మన్య సూక్త పారాయణం' జరిగినది. దీనిని వేద పండితులు శ్రీమాన్ ఘనపాటి గుంటూరు మనోహర్ చీరాల వాస్తవ్యులు, ఆలయ అర్చకులు అలహరి నరసింహమూర్తి పారాయణం జరిపించారు, మనుషులలో కొందరికి బుద్ధిమాంద్యం ,మరికొందరికి ప్రతి పనిలోనూ



భయం, ఆత్మ న్యూనత వంటి లక్షణాలు ఉంటాయి, వీటన్నిటినీ పోగొట్టి సకల కార్యాలయాల్లో విజయం చేకూర్చేదే ఈ 'మన్య సూక్త పారాయణం' ప్రధాన ఉద్దేశం, స్వామివారికి సామూహిక సింధూర పూజ నాగవల్లి దశములతో జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు, దంపతులు, విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గుగ్గిలం సుబ్రహ్మణ్యం ధర్మపత్ని విష్ణు ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీరామ సేవా సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు (వాసు), ఉపాధ్యక్షులు గట్టా రమేష్, దోగిపర్తి వెంకట సుబ్బారావు, అనుమాల శెట్టి వెంకట సురేష్, సిఖాకొల్లి సూర్య ప్రకాష్, శనగపల్లి శ్రీకృష్ణ మోహన్ రావు, దోగిపర్తి బాలకృష్ణ, శ్రీరామ్ గోవర్ధన రావు, సాతులూరి వీరశేఖర్, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదం అన్న వితరణ జరిగింది.

## గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: క్రీడాకారులు గెలుపు ఓటము లను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి అని వాసుదేవ రెడ్డి, కౌన్సిలర్‌లు మేడగం మోహన్ రెడ్డి, వి.సి.రెడ్డి అన్నారు. దర్శిలోని శివరాజా నగర్ మాగుంట టీ 10 క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగి శాయి. క్రికెట్ టోర్నమెంట్



ముగింపు సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి నాయకులు వాసుదేవ రెడ్డి, కౌన్సిలర్ విసి రెడ్డి, మాజీ సర్పంచ్ పులి వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మేడగం మోహన్ రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి నాయకులు చెన్నారెడ్డి, కౌన్సెలర్ మోహన్ బాబు, కౌన్సెలర్ బాబు, కౌన్సెలర్ మోహన్ రెడ్డి, ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ మెంబర్, జోనల్ ఇంచార్జ్, ఆర్గనైజర్ వెంకటాద్రి రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో దర్శి రైడర్స్ విజేతలుగా నిలిచారు.

## క్రీడాపోటీలను విజయవంతం చేయాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ క్రీడాకారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపిడిఓ రాఘవేంద్ర కోరారు. శుక్రవారం చీమకుర్తి మండల పరిషత్



కార్యాలయం సమావేశం హాలులో క్రీడాపోటీలపై సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాఘువేంద్ర మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి గ్రామస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు ప్రారంభవుతాయన్నారు. మండలంలోని పిఇటి మాష్టర్లు ఖోఖో, వాలీబాల్, కబడీ, బ్యాట్మింటన్, కిక్రెట్ గేమ్స్ నిర్వహణ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి సి.హెచ్.శ్రీనివాసులు, పిఇటి మాష్టర్లు బి.శేషగిరి, డి.స్వరూప రాణి, పి.జె.స్వాతి మరియు డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కరువు నివారణ, ఉపాధి కల్పన చర్యలు చేపట్టాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: కరువు నివారణ ఉపాధి కల్పన చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బి.మాచవరం గ్రామంలో సంతకాల సేకరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తుఫాను ప్రభావం వల్ల పంటలు నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని పనులు కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు ఉచితంగా బియ్యం నిత్యవసర సరుకులు ఇవ్వాలని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను తగ్గించి పేదలను వలస బాట పట్టే విధంగాచేస్తూ ఉన్న ఉపాధిని కూడా లేకుండా చేసే చర్యలను తీసుకున్నదన పేదలకు జీవనస్థాయి తగ్గిపోతుందనిఅన్నారు నిత్యవసర ధరల పెరుగుదలకు అనుగుణంగా ఉపాధి కూలి 600 రూపాయలు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు పెంచాలనికోరుతూ అర్జీని మద్దులూరు సచివాలయంలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అన్నవరపు శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- కేక్ కట్ చేసిన ఎంపీపీ గంగసాని లక్ష్మి



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెలుగు కార్యాలయంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ఎంపీపీ గంగసానిలక్ష్మి పాల్గొని క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళి కోసం వారిని రక్షించడం కోసం మానవునిగా జన్మించారన్నారు. వెలుగు కార్యాలయంలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ఏపీఎం రజనీకుమారి, మహిళా మండల అధ్యక్షులు షేక్.బీబి జాన్, వెలుగు సీసీలు గంగసాని విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, దానియేలు, వివోఏలు పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గొట్టుముక్కల రఘురామ రాజు టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన ఈ సమావేశంలో మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం కార్మికులను అన్ని రకాలుగా వంచించిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పాలని కోరుతూ త్వరలో టిఎన్టియుసి చేపట్టబోయే కార్మిక చైతన్య బస్సు యాత్రని ప్రతి నియోజకవర్గంలో జయప్రదం చేయాలని ఆయా నియోజక వర్గాల్లో ఉన్న టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు, టిఎన్‌టియుసి జిల్లా, అన్ని అసెంబ్లీ సభ్యులు యూనియన్ల ముఖ్య నాయకులు, కార్మికులు తప్పనిసరిగా పాల్గొని కార్మిక చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు.

## ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుంది

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతిభ కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని మండల యూటీఎఫ్ సీనియర్ నాయకుడు బాదావత్ సాంబయ్య నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన ఉత్తమ ఉపాధ్యాయులకు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ప్రతిమ పురస్కారాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో కెవిఆర్ %డ% జయలక్ష్మి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 42 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేయ డం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటర మణా రావు ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్ర మణ్యం డీఈవో పివిజె రామారావు యుటిఎఫ్ ఉపా ధ్యక్షులు ఎం.క్యూరీ మండలంలోని యూటీఎఫ్ కార్య వర్గ సభ్యులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

# గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు







కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాసవి విద్యానికేతన్ నందు గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని 100 కుపైగా ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమానికి వాసవి విద్యా సంస్థల అధినేత గోళ్ళరత్నం (బాబు) ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు రామానుజన్ గురించి, గణితంలో వారు చేసిన అద్భుతాల గురించి గణిత శాస్త్రం ప్రాముఖ్యతను గురించి, చదువుతో పాటు, నిత్య జీవితంలో గణిత శాస్త్రం ఎంతగా దోహదపడుతుండో విద్యార్థినీ. విద్యార్థులకు వివరించారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు రామానుజన్ గురించి గణిత శాస్త్రం గొప్పదనం గురించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ నమూనాలను తిలకించారు. అనంతరం వారిని అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో వాసవి విద్యానికేతన్ కరస్పాండెంట్ కల్పనా, ప్రిన్సిపాల్ బిందు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**దేశానికి పేరు తెచ్చిన మహోన్నత వ్యక్తి రామానుజన్**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే భారత దేశానికి పేరు తెచ్చిన మహోన్నత వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని చందలూరు హెచ్‌యం గురు ప్రసాద్ అన్నారు. చందలూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే గణిత మేధావిగా గుర్తింపు పొందరన్నారు. 32 సంవత్సరాలు వయస్సులో ఆయన మరణించటం దేశానికే గొడ్డలి పెట్టు అని, ఆయన కొంత కాలం బ్రతికి ఉన్నట్లు అయితే బాగుండేది అన్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమానికి ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కు రమణ రెడ్డి, సందు వెంకటేశ్వర్లు, సోము అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో ...**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలను శుక్రవారం మండలంలోని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత ప్లస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు తిరపతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ 20వశతాబ్దంలో గణితశాస్త్రంలో కొత్త సిద్ధాంతాలను కనిపెట్టి ప్రపంచ గణితశాస్త్ర మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ పేరు గాంచారని అసాధారణ ప్రతిభతో అయిలర్ నియమాలు, త్రికోణమితి, ఆల్జీబ్రా, అనటికల్ జామెట్రీ లాంటి విషయాలను బాహ్యప్రపంచానికి తెలియజేశారని గణితశాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన అభివృద్ధికి సేవలకు తగిన గుర్తింపు వచ్చేవిధంగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**దొనకొండలో ...**

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అనంత పద్మనాభరావు మాట్లాడుతూ చిన్న వయసు నుండే గణిత శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించుకొని గణితంలో మంచి మెలకువలు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఉపాధ్యాయులు కొండలరావు, ప్రసాద్, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.



## అంగన్వాడి సమ్మెకు బడుగు సంఘీభావం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించకుంటే ప్రతిఘటన తప్పదు. ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత 11 రోజులుగా చేస్తున్నటువంటి పోరాటానికి ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు కనిగిరి లో పోరాట శిబిరం వద్దకు వచ్చి అంగనవాడి కార్యకర్తలను జేసించి ప్రసంగించారు మీరు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయాన్ని అధికారం వచ్చిన తర్వాత మర్చిపోతే హామీపుచ్చుకున్నటువంటి అంగన్వాడీలు మర్చిపోలేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అక్కచెల్లెమ్మలంటూ నెత్తి మీద చేయి పెడితే అది ఆ రోజు ఆశీర్వాదం అనుకున్నారు కానీ బస్మాసురుడి హస్తమని నేడు అర్థం అవుతుందని వ్యంగంగా వ్యాఖ్యానించారు అంగన్వాడీలు ఒంటరిగా లేరని గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు పేద రైతులు గర్భిణీ స్త్రీలు బాలింతలు వీరికి అండగా ఉన్నారని వీరంతా స్థానిక గ్రామస్తులని ప్రతి కుటుంబం తోటి అంగన్వాడీ కార్యకర్తకు సంబంధం ఉందని ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన అది రాజకీయంగా అధికార పతనానికి తప్పదని హెచ్చరించారు నేటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందర్భంగా వీరు డిమాండ్ చేశారు.

## సమస్యలు పరిష్కారం చేయాలంటూ బిక్షాటన



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:అంగన్వాడీలు,సహాయకులు సమ్మెను విరమించి,విధుల్లో చేరాలని ప్రభుత్వ పెద్దలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం బెదిరింపులకు భయపడేదిలేదని బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్నాదుల వెంకటే శ్వరరావు, టిడిపి నాయకుడు ఎడ్ల జైశీలరావు లు హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వహి స్తున్న సమ్మెలో భాగంగా భట్టిప్రోలు మండలంలోని అంగన్వాడీలు- హెల్పర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి11వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా అంగన్వాడీలు గ్రామంలో వీధి వీధినా భిక్షాటన యెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం నిర్వహిస్తామని అన్నారు. జొన్నాదుల,యడ్ల మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన పోరాటానికి ప్రజాస్వామ్యం వాదులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కూరపాటి రఘు రామయ్య,ఈడే శ్రీనివాసరావు,ఐ ఎన్ టి సి నాయ కులు, మండల పరిధిలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల రాస్తారోకో

టంగుటూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె 11వ రోజు సందర్భంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్త రాస్తారోకోలో భాగంగా టంగుటూరు సెంటర్ లో రాస్తారోకో చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడియస్‌కి నిధులు పెంచి బలోపేతం చేయాలనీ, లబ్ధిదారులకు మంచి ఆహారం అందించాలని, కనీసవేతన చట్టాన్ని అమలు చేయాలనీ, గ్రాడ్యుటీ ఇవ్వాలని, రిటైర్డ్ బెన్ఫిట్ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బి. శేషమ్మ, పి.క్రాంతి, కె.హేమలత, జ్యోతి, కమరున్నిసా, సుశీల, ఆషా, శ్రీలక్ష్మి, సీఐటీయూ నాయకులు టీ.రాము, వి.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



బాపట్ల మేజర్‌న్యూస్ జాతీయ వినియోగ దారులు దినోత్సవ సందర్భముగా ఈ కామర్స్ మరియు డిజిట ల్ వర్తకం శకంలో వినియోగదారు రక్షణ అనుఅంశ ము పై జిల్లా పౌర సరఫరాల అధికారి, బాపట్ల వారి అధ్యక్షతన కలెక్టరేట్ స్పందన హాల్ నందు నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భముగా రాష్ట్ర సివిల్ నప్లయిన్ కమిషనర్ వారి ఆదేశముల మేరకు జిల్లాలో ఈ కామర్స్ మరియు డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారు రక్షణ అను అంశము పై విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస మరియు క్విజ్ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు మరియి ప్రోత్సాక నగదు ప్రశంసా పత్రములు అండజేయడం జరిగినది.ఈ కార్యక్రములో జిల్లా పోరాసరఫరాల అధికారి ఐ బి విలియమ్స్,జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి దేవరాజ్, జిల్లా లీగల్ మెత్రాలజి అధికారి ఇసాక్,సేల్స్ ఆఫీసర్ విజయ సారథి, హెచ్పిసిఎల్, బాపట్ల,డి సి ఐ సి కన్వీనర్ కే ఇమ్మానియేల్, ఎస్ ఈ పి సి నెంబర్ పిసి సాయిబాబు, డి సి ఐ సి బాపట్ల జిల్లా మెంబర్లు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారని, ఈ కార్యక్రమంలోఅధికారులు విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై ఎస్సై దాడి

### రూ.39,640లు, తొమ్మిది మోటార్ బైకులు స్వాధీనం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టపాలెం గ్రామ పొలాల్లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న త్రిపురాంతకం ఎస్ఐ సుదర్శన్ శుక్రవారం దాడి చేశారు. త్రిపురాంతకం పోలీసుల కథనం ప్రకారం మిట్టపాలెం గ్రామ పరిసరాలోనిపొలాల్లో కొందరు పేకాట ఆ డుతున్నట్లు ఎస్ఐ సుదర్శన్‌కు సమాచారం అందడంతో వెంటనే పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్సై సుదర్శన్ తన సిబ్బందితో హుటాహుటిన వెళ్లి తాడు చేశారు. అక్కడ నలుగురు పేకాట ఆడుతున్న వ్యక్తులను వారి వద్దనుండి 39 640 రూపాయలు నగదు 9 మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సుదర్శన్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘీక చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు. గ్రామాల్లో మద్యం వ్యాపారం చేసినట్లు కొత్తవ్యక్తులు సంచరించినట్లు తెలిసిన పోలీస్ స్టేషన్కు నేరుగా వచ్చి సమాచారం అందించ వచ్చునని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని. గంజాయి కాపు సారా తదితర ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసు నమోదు చేసి న్యాయస్థానంకు హాజరు పరుస్తామని ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఎంతటి వారైనా

## దారి దోపిడి కేసులో 6 నెలల జైలు శిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: దారి దోపిడి కేసులో ఒకరికి 6 నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కనిగిరి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కె.భరత్ చంద్ర శుక్రవారం తీర్పు వెల్లడించారు. 2015 సంవత్సరంలో సీఎస్ పురం మండలం రామాపురం గ్రామానికి చెందిన గంగారపు వెంకటమ్మ అనే మహిళను గ్రామ సమీపంలో శ్రీరామ్ శ్రీను, శ్రీరామ్ నరేష్‌లు కత్తితో బెదిరించి ఆమె మెడలోని బంగారు వస్తువులు ,4500 నగదు తీసుకెళ్లారు. అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి నేరం రుజువు చేయడంతో వారిద్దరికి గతంలోనే శిక్ష విధించడం జరిగింది. వారిద్దరూ పరారీలో ఉండడంతో శిక్షా కాలాన్ని నిలిపివేసి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. వారిలో ఒకరైన శ్రీరామ్ శ్రీనును పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం కనిగిరి కోర్టులో హాజరుపరచగా 6 నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జడ్జి కె.భరత్ చంద్ర తీర్పు చెప్పారు. శ్రీరామ్ నరేష్‌ను కూడా త్వరగా పట్టుకొని కోర్టులో హాజరు పరచాలని పోలీసులను ఆదేశించారు.

## కెజిబివిలో శ్రీనివాస రామానుజన్ జయంతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఘనంగా నిర్వహించి జాతీయ గణిత దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం గణితశాస్త్రం అభివృద్ధిలో ఆయన చేసిన సేవలను వివరించారు. అదేవిధంగా గణితశాస్త్రంలో అనేక సిద్ధాంతాలను కనిపెట్టి ప్రపంచ గణితశాస్త్ర మేధావుల్లో స్థానం సంపాదించుకున్న గొప్పవ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణితదినోత్సవంగా ప్రకటించినట్లు విద్యార్థినులు శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని గణితశాస్త్రంలో ప్రతిభ కనబరచాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన గణిత ప్రాజెక్టుల నమూనాల ప్రదర్శన విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేక అధికారిణి షేక్ రేష్మా, అధ్యాపక సిబ్బంది, గణితశాస్త్ర బోధనా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భరతమాత ముద్దుబిడ్డ సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త పరిశోధకుడు గొప్ప మేధావి రామానుజన్ 136 జయంతిని త్రిపురాంతకంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు సాహితీవేత్త ప్రముఖ కవి గొట్టిముక్కుల నాసరయ్య శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు శ్రీనివాస రామానుజన్ వంటి గొప్ప మేధావుల జన్మదినం జరుపుకోవడం ఎంతో సంతోషంగా గర్వంగాఉందని ఇలాంటి గొప్ప వారి జన్మదినోత్సవాలు జరుపుకోవడం భారతదేశానికి గర్వకారణం అని ప్రముఖ కవి నాసరయ్య అన్నారు.

# ప్రమాదాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వాహనదారులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాల సచివాలయ విలేజ్ సెక్రెటరీ, సచివాలయ పోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపకూడదని ముందు ప్రయాణించే వాహనమును సరిగా చూసుకొని వాహనాన్ని నడపాలని ఆయన తెలియజేశారు. మండలంలో సరైన పత్రాలు లేని వాహనాలకు వాహన టాక్స్, ఓవర్ లోడ్‌తో వెళ్తున్నా వాహనాలకు 90 వేల రూపాయల వరకు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. వాహనానికి సంబంధించిన ఆర్సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ ఫిట్నెస్ సర్ఫ్ టికెట్ తప్పనిసరిగా వాహనమునకు కలిగి ఉండాలని లేనిచో వాహనమును సీజ్ చేసి జరిమానా విధిస్తామని వాహన దారులను హెచ్చరించారు. ఏ ప్రాంతంలోనైనా యాక్సిడెంట్ జరిగినప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న సచివాలయ మహిళా పోలీస్ సచివాలయ సెక్రటరీ ఆ ప్రాంతంలోకి వెళ్లి ప్రమాదం ఎలా జరిగిందో వివరణ ఓవర్ స్పీడ్‌తో వెళ్తుంటే జరిగిందా ఓవర్ లోడ్ తో వెళ్తుంటే జరిగిందా డ్రైవర్ నిలక్ష్యం వల్ల జరిగిందా ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలియజేశారు. తదితర దగ్గరలో ఉన్న గ్రామాల ప్రజలకు వాహనదారులకు సచివాలయ విలేజ్ సెక్రెటరీ, సచివాలయ పోలీస్ వారు వాహనాలు ప్రయాణించేటప్పుడు ఓవర్టేక్ చేసేటప్పుడు అతివేగంగా పోయేటప్పుడు జరిగే మొదలు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బంది ప్రజలకు వివరించాలని ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా రవాణా శాఖకు ట్యాక్స్ చెల్లించి వాహనాలను రోడ్డుపైన తిరిగేటట్లు చూసుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# ఎస్సీ రిజర్వేషన్ల పరిరక్షణే పి.వి రావుకు ఇచ్చే నిజమైన నివాళి

### 18వ స్మారక కార్యక్రమంలో దళిత నేత నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ల పరిరక్షనే మాల మహానాడు దివంగ నేత పి.వి రావుకు ఇచ్చే నిజమైన నివాళి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు పి.వి రావుకు నివాళర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య అధ్యకతన మాల హక్కుల ధ్రువ తార పి.వి రావు 18 వ స్మారక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీలకు కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్ లను చీల్చి ఎస్సీలా మధ్య చిచ్చు పెట్టి అనైక్యత సృష్టించడానికి మనువాద మేధావులు అగ్రకులాల రాజకీయ పార్టీలు అనేక కుట్రలు చేసారన్నారు. 1994లో ఆంధ్రప్రదేశ్‌లో బహుజన సమాజ పార్టీ రాకతో బేంబేలెత్తిన అగ్రకుల పార్టీల తరుపున చంద్రబాబు ఎస్సీలను ఎబిసిడిలగ చీల్చారన్నారు. ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగ అంబేద్కర్ వాదులు 1997లో ఆగష్టు 11న పి.వి రావు ఆధ్వర్యంలో ఛలో సెక్రటరియేట్‌ను ముట్టడి చేసారన్నారు. ఈ ముట్టడిలో ఇద్దరు మాలలు మరణించగ అనేక వందల మంది గాయపడ్డారన్నారు. గ్రూప్-1 అధికారి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పత్రిక సంపాదకుడగ ఉన్నారు. పోతుల విగ్నేశ్వర రావు అలియాస్ పి.వి రావు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తన ఉద్యోగాన్ని కూడా లెక్క చెయ్యకుండా ఉద్యమాన్ని తీవ్రతరం చేసాడన్నారు. ఒంగోలులో కూడా పి.వి రావుతో తాము అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పార్లమెంట్ లో 2 /3 మెజారిటీ తో ఆర్టికల్ 341 రాజ్యాంగ సవరణ ద్వారానే రిజర్వేషన్లు మార్పులు చేర్పులు చెయ్యాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు. కానీ మోడీతో సహా అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణ అనే కుందేటి కొమ్మును సాధిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులకు దింపుడు కళ్లెం ఆశ పెడుతున్నారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ఎస్సీ రిజర్వేషన్ల్ పరిరక్షనే మాల మహానాడు నేత పి.వి రావుకు ఇచ్చే నిజమైన నివాళి అని నీలం నాగేంద్రరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయుకులు కాకుమాను రవి, తానికొండ ఆనంద్, దేవరపల్లి రమణ, పాలేటి శ్రీనివాస్‌రావు ఉన్నారు.

# మహమ్మదాపురంలో రామానుజన్ జయంతి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం జరిగింది విఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో జరిగిన టిఎల్ఎం ప్రదర్శన వ్యాసరచన వ్యక్తిత్వం పోటీలు లగనాటిక ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సబా అధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు ఈ శ్రీనివాసులరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అందరూ గణితం ప్రాముఖ్యతను గుర్తించాలని తెలిపారు ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం అవాప్రయోగాన్ని విద్యార్థులు తెలుసుకొని గణితాన్ని చక్కగా అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.నాగమణి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ డీలర్ రమణారెడ్డికి బుర్ర ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం జిల్లెళ్ళపాడు గ్రామ డీలర్, వైసిపి పార్టీ నాయకుడు చిలకల రమణారెడ్డి అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ సందర్శించి నివాళుల్పించారు. రమణారెడ్డి మరణించడం పార్టీకి తీరనిలోటు అని దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు.